ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
సోమవారం 12, ఆగష్టు 2024 16 పేజీలు







# సీతారామ ప్రాజెక్టు నిర్మాణంతో తీరనున్న చిరకాల వాంఛ

వైరా, ఆగస్ట్11,ప్రభాతవార్త : వైరాలో ఆగస్ట్15న జరిగే వ్యవసాయ రైతు సదస్సు బహిరంగ సభా వేదిక ఏర్పాట్లను భారీ నీటిపారుదలశాఖమంత్రి ఉత్తవ్‌కుమార్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల, రైతుల సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణంతో చిరకాల వాంఛ తీరుతుందని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలు సాగర్ ఆయకట్టుకు చేరనున్నాయని అన్నారు. అప్పటి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్‌సాగర్ ప్రాజెక్ట్ రూపొందించబడిందని, గత ప్రభుత్వం అప్పటి రూ.2400కోట్ల ప్రాజెక్ట్‌కు రూ.18వేల కోట్లుగా మార్చి ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేకపోయిందని అన్నారు. ఇరిగేషన్ పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం విధ్వంసం చేసిందన్నారు.

13వ పేజీలో...

## సీతారామ ప్రాజెక్ట్ పంప్‌హౌజ్
# ట్రయల్ రన్ సక్సెస్



ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు

సీతారామతో 6లక్షల ఎకరాలకు ప్రతీ ఏడాది సాగునీరు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇదో చారిత్రాత్మక రోజు

ములకలపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:

9వ పేజీలో...

ఆగస్ట్15న రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించనున్న సీతారామ ప్రాజెక్ట్ పంపుహౌస్

మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వ్యవసాయ రైతు సదస్సు బహిరంగ సభావేదిక ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు



# ఈ చరిత్ర.. ఏ సిరాతో?

కలెక్టర్-తహశీల్దార్ల అధికారాలు హైజాక్

రాజ్యాంగ విలువలకు నిప్పు పెట్టిన సాంకేతిక పరిజ్ఞానం

మాఫియా గుప్పిట్లో ధరణి పోర్టల్

రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తం

రూ.కోట్ల విలువైన ఏజన్సీ భూములపై దొంగ పాస్‌పుస్తకాలు

ఈ అవినీతికి అంతే లేదు

చేష్టలుడిగి చూస్తున్న పాలనాంగాలు

అక్రమాలకు కొమ్ముకాస్తున్న పెద్దలు

సమాజ సంక్షేమం ప్రశ్నార్థకం



అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఆధునీకత అందే కొద్దీ మనిషనేవాడు సంపూర్ణవ్యక్తిత్వాన్ని అలవరచుకోవాలని ప్రఖ్యాత తత్వవేత్తలు చెప్పిన సూక్తులెన్నెన్నో రోజూ మనకు తారసపడుతుంటాయి. దాన్లో విస్తృతార్థముంది. కానీ ఇక్కడ జరుగుతున్నదేంటి ? అంతులేని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈరోజు మన అరిచేతిలో పెట్టుకు తిరుగుతున్నప్పుడు.,తద్వారా సమాజానికి మేలు జరగకపోగా, అది కీడు తెచ్చిపెడుతుంటే.,ప్రత్యక్షంగా మన మనుగడకే చేటు కల్గిస్తుంటే.,దీన్ని అభివృద్ధి అందామా ? సంపూర్ణమనిషిగా బతుకుతున్నామని

8వ పేజీలో...



# కళలను ప్రోత్సహించి ఆదుకోవాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



16వ పేజీలో...






అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ
సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న
వార్త 28వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి
శుభాకాంక్షలు
మొగిలిపాక రవి
కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు (బి.యం.ఎస్. SCMKS)
భద్రాద్రి బిఎంఎస్ జిల్లా అధ్యక్షులు

అక్షరమే ఆయుధంగా అవినీతిని ఎండగడుతూ
సృజనాత్మకతతో ముందుకు సాగుతున్న
వార్త 28వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి హార్థిక
శుభాకాంక్షలు
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డాక్టర్స్

# మేజర్ కాలువలకు నీటి విడుదలకై చర్యలు

నడిగూడెం,ఆగష్టు11, ప్రభాతవార్త :
సాగర్ ఎడమ కాలువ నీరు విడుదల చేసిన నేపథ్యంలో మండల పరిధిలోని మేజర్ కాలువలకు నీరు విడుదల చేసినందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రైతులు డిమాండ్ మేరకు పలు చోట్ల మేజర్ కాలువలకు అధికారులు మరమ్మత్తులు జరిపిస్తున్నారు. మండల పరిధిలో 13 బీ కొమరబండ్ మేజర్, 14ఏ కొత్తగూడెం మేజర్, 14బీ పాలారం మేజర్ కాలువలు ఉన్నాయి. వీటి కింద నిర్దేశించిన ఎకరాలకు నీరు అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. షెట్టర్లకు మరమ్మత్తులు జరిపించి నీటి విడుదలకు చర్యలు చేపట్టారు. కొంతకాలంగా కాలువ చివరి భూములకు నీరు అందక రైతులు నష్టపోతున్నారు. భూములను బీడులుగా ఉంచాల్సిన పరిస్థితి నెలకొంది. మేజర్ కాలువల్లో పూడికను తొలగించారు. కంపచెట్లను కూడా తొలగించి షెట్టర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. నీటి సామర్థ్యాన్ని పెంచి చివరి భూములకు నీరు అందేలా అధికారులు కృషి చేస్తున్నారు. మండలంలోని 15 గ్రామాలకు ఈ మూడు మేజర్ కాలువల ద్వారా సాగునీటి సరఫరా జరుగుతుంది. కొద్ది రోజులుగా మేజర్ కాలువలకు నీరు విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికు కూడా రైతులు వినతిపత్రాలు అందజేశారు. ఈ క్రమంలో నాలుగైదు రోజుల్లో మేజర్ కాలువలకు నీరు విడుదల చేసి రైతులు ఇబ్బందులు తీర్చనున్నారు.

## పాస్ బుక్ ప్రమాణికంగా తీసుకొని రుణమాఫీ చేయాలి

మునగాల ప్రభాతవార్త:
రేషన్ కార్డు సంబంధం లేకుండా పాస్ బుక్ ప్రమాణికంగా ప్రభుత్వం రుణమాఫీ జరపాలని రైతు సంఘం మండల కమిటీ అధ్యక్షుడు చందా చంద్రయ్య, కార్యదర్శి దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి అన్నారు. ఆదివారం నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ.. మొదటి విడత, రెండవ విడతలో సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ రైతులకు కూడా రుణమాఫీ చేయాలని, రుణమాఫీ అయిన రైతులకు తక్షణమే కొత్త రుణాలు మంజూరు చేయాలని, ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున ఎకరానికి రూ.7,500 చొప్పున రైతు భరోసా విధులు ఇచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వివిప మండల కన్వీనర్ బచ్చలకూర స్వరాజ్యం,



వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కిన్నెర వెంకన్న, రైతు సంఘం నాయకులు సుంకరి పిచ్చయ్య, వెంకటాద్రి, మల్లారెడ్డి, జానకి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ బలోపేతంలో గడ్డం వెంకటరెడ్డి కృషి చిరస్మరణీయం

కోదాడ ప్రభాతవార్త:
యుటిఎఫ్ బలోపేతంలో గడ్డం వెంకట్ రెడ్డి కృషి చిరస్మరణీయమని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో నయనగర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన యుటిఎఫ్ సీనియర్ నాయకులుచ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం వెంకటరెడ్డి అంత్యక్రియలకు హాజరై మాట్లాడారు. వెంకటరెడ్డి మృతి బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వెంకటరెడ్డి ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పౌరస్పందన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కెపి మంగా, జిల్లా అధ్యక్షులు



ఆర్.ధనమూర్తి, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, టాప్రా జిల్లా అధ్యక్షులు సోమయ్య, బంగారయ్య, బిక్షపతి రావు, కోదాడ డివిజన్ ప్రధాన కార్యదర్శి టి.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## పశుపోషకులకు అవగాహన కల్పించాలి

కోదాడ ప్రభాతవార్త:



లాభసాటి పశుపోషణపై పశుపోషకులకు విస్తృత అవగాహన కల్పించాలని తెలంగాణ గొర్రెలు, మేకల సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సుబ్బారాయుడు పశు వైద్య శాఖ అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఆదివారం స్థానిక ప్రాంతీయ పశువైద్యశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువుల్లో కృత్రిమ గర్భధారణకు ఆడదూడలకు మాత్రమే జన్మనిచ్చే పశువుల వీర్య నాళకల వాడకంపై పశుపోషకులకు అవగాహన కల్పించాలని, తద్వారా మగ దూడల సంతానం తగ్గి పశుపోషకులకు మంద అభివృద్ధి చెందే ఆడదూడలు మాత్రమే పుడతాయని, మగ దూడల పోషణ భారం తగ్గి లేగ దేఊడలతో పశుపోషణ లాభసాటిగా ఉంటుందని ఆయన పశువైద్య శాఖ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య, తమ్మారం పశువైద్యాధికారి డాక్టర్ రమేష్ నాయక్, సిబ్బంది రాజు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ సహకారంతో ఎత్తిపోతల మరమ్మతులు

మునగాల ప్రభాతవార్త:



మండల పరిధిలోని తాడువాయి ఎత్తిపోతల పథకం లిఫ్టు పంపుల మరమ్మతులకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో రూ.3లక్షల50వేలు మంజూరు చేసి తక్షణమే మరమ్మతు పనులు నిర్వహిస్తున్నట్లు బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చి పాపయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాడువాయి ఎత్తిపోతల పథకం మరమతులకు నిధుల కోసం మంత్రికి విన్నవించగా వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసి తక్షణమే లిఫ్ట్ మరమతు పనులు చేపట్టి రైతులకు సాగునీరు అందించాలని, తమ ప్రభుత్వం కృషి చేస్తుందని వారు తెలిపారు. లిఫ్ట్ మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు కృతజ్ఞతలు చెప్పారు.



## ఘనంగా బోనాల పండుగ

నడిగూడెం,ఆగష్టు11, ప్రభాతవార్త :
మండలంలోని వల్లాపురం, రామాపురం గ్రామాలలో ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. బోనాలను ఎత్తుకుని గ్రామవీధుల్లో ఊరేగింపు చేపట్టారు. అనంతరం ముత్యాలమ్మ గుడి వద్ద మొక్కులను సమర్పించుకున్నారు. వర్షాలు బాగా కురవాలని, పంటలు మంచిగా పండాలని, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ముత్యాలమ్మను వేడుకున్నారు. కుండలకు బోనాలను ఆకర్షణీయంగా అలంకరించి గ్రామ వీధుల్లో ప్రదక్షణ చేశారు. కోరిన కోరికలు తీరాలని గ్రామదేవతలను వేడుకున్నారు. ప్రత్యేక పూజలను చేపట్టారు.

## బీసీ కులగణన చేపట్టాలి

నడిగూడెం,ఆగష్టు11, ప్రభాతవార్త :
బీసీ కులగణన వెంటనే చేపట్టాలని సీపీయం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. ఈ నెల 12న బీసీడిమాండ్ డేగా పాటిస్తూ కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. దేశ జనగణనలో బీసీ కులగణన జరపాలని కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని అన్నారు. రూ.2లక్షల కోట్లతో బీసీల సమగ్ర సంక్షేమానికి అభివృద్ధికి చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమానికి నిధులు కేటాయించి ఖర్చు చేయాలన్నారు. బీసీ కులగణన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు.

## ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్‌లు ప్రారంభం

నడిగూడెం,ఆగష్టు11, ప్రభాతవార్త :
వివిధ కారణాలతో చదువు మధ్యలో మానేసిన వారికి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడే ఓపెన్ టెన్త్, ఇంటర్ విద్యార్థులకు అడ్మిషన్‌లు ప్రారంభమైనట్లు ప్రధానోపాధ్యాయులు కో.ఆర్డినేటర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారు అడ్మిషన్‌లు పొంద వచ్చునని అన్నారు. ఈ నెల 8న అడ్మిషన్‌లు ప్రారంభ మయ్యాయని అన్నారు. అడ్మిషన్‌లను పొందగోరే వారు టీసీ, ఆధార్‌కార్డు, కులధృవీకరణ, ఫోటోలు సమర్పించాలన్నారు. ఇంటర్ మీడియట్‌లో అడ్మిషన్ పొందే వారు పదవ తరగతి పాస్‌మెమో, టీసీ, కులధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డ్, ఫోటో అందజేసి అడ్మిషన్ పొందవచ్చునని అన్నారు. వివరాలకు నడిగూడెం బాలుర ఉన్నత పాఠశాలలో సంప్రదించాలని అన్నారు.

## వెంకటేశ్వర ఆలయంలో పవిత్రోత్సవాలు

మునగాల ప్రభాతవార్త:
మండల పరిధిలోని బరాఖతు గూడెం వెంకటేశ్వర ఆలయంలో పవిత్రోత్స వాల నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు పోలిశెట్టి శ్రీనివాస్, ఆలయ అర్చకులు కందాల శ్రీనివాస్ చార్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వయంభు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నుండి గురువారం వరకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వయంభు వెలసిన వెంకటేశ్వర ఆలయానికి ఉత్తర ద్వారా దర్శించుకోవడం శుభసూచికమన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యానికి గురి కాకుండా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

# ఆశ్రమ పాఠశాల విద్యార్థి మృతిపై పీవో కన్నెర్ర

**-డిప్యూటీ వార్డెన్ హరికృష్ణపై సస్పెన్షన్ వేటు**

**-హెచ్ఎం నర్సింహారావుకు షోకాజ్ నోటీసు జారీ**



**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిధిలోని కొత్తపల్లిలో ఉన్న గిరిజన బాలుర వసతి గృహంలో 9వ తరగతి చదువుతున్న కుంజా దీపక్ మృతిపై భద్రాచలం ఐటిడిఏ పీవో రాహుల్ కన్నెర్ర చేశారు. దీంతో ఆశ్రమ పాఠశాల డిప్యూటీ వార్డెన్ హరికృష్ణను సస్పెండ్ చేసి హెచ్ఎం నర్సింహారావుకు షోకాజ్ నోటీసును జారీ చేశారు. ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న దుమ్ముగూడెం మండలం బండారుగూడెం గ్రామానికి చెందిన కుంజా దీపక్ (13) అనే విద్యార్థి మరో ముగ్గురు విద్యార్థులతో కలిసి రెండు రోజులు సెలవు దినాలు రావడంతో ఆశ్రమ పాఠశాల నుంచి ఆటోలో స్వగ్రామం బండారుగూడెం బయలుదేరాడు. ఈ క్రమంలో ఎటపాక మండలం తునికిచెరువు గ్రామసమీపంలో రోడ్డు ప్రమాదం సంబవించి ఆటోలో ప్రయాణిస్తున్న దీపక్ తీవ్ర గాయాలపాలై అక్కడిక్కడే మృతిచెందాడు. మరో ముగ్గురు విద్యార్థులకు స్వల్పగాయాలు అయ్యాయి. జరిగిన సంఘటనపై మృతుడు దీపక్ తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు ఆందోళనలు, ఆరోపణల నడుమ ఐటిడిఏ పీవో క్రమశిక్షణ చర్యలను చేపట్టారు. ఆశ్రమ పాఠశాలలో ప్రతి విద్యార్థి





కదలికలను బాగోగులను చూసుకోవాల్సి న హెచ్ఎం, డిప్యూటీ వార్డెన్ నిర్లక్ష్యానికి విద్యార్థి బలైపోయాడని ఆగ్రహించిన ఐటిడిఏ పీవో క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ వార్డెన్‌ను సస్పెండ్ ఛేసి, హెచ్ఎం నర్సింహారావుకు షోకాజ్ నోటీసు, ఆర్టికల్ ఆఫ్ చార్జెన్‌ను జారీ చేయాలని డిడీ ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మను ఆదేశించారు. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థి అకాల మృతిపట్ల విద్యార్థి తల్లిదండ్రులు, బంధువులు, గ్రామస్తులు ఆశ్రమ పాఠశాల అధికారుల నిర్లక్ష్యం పట్ల ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

# స్మగ్లింగ్‌లో సినిమాలను మైమరిపిస్తున్నారు ...!

**-సినీ పక్కీలో గంజాయి రవాణా**

**-అడ్డుకున్న ఎక్సైజ్ శాఖ**

**-విస్మయానికి గురైన ప్రజానీకం**

**భద్రాచలంటౌన్/క్రైం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణ మీదుగా సాగుతున్న గంజాయి రవాణాకు కొందరు స్మగ్లర్లు వింత పోకడలకు పాల్పడుతున్నారు. స్మగ్లర్ల ఎత్తులను పోలీసు, ఎక్సైజ్ శాఖ అధికారులు పైఎత్తులు వేసి అడ్డుకుంటున్నారని ఈ సారి కొత్త ఉపాయం కోసం సినిమాలను ఆదర్శంగా తీసుకుంటున్నారో ఏమో మరి ఈ ప్రబుద్ధులు. మహత్మ,ఋషి వం టి మానవీయ కోణంలో తీసిన సినిమాలో సా మాన్య ప్రజానీకాన్ని ఆకర్షిస్తాయో లేదో తెలీదు కానీ పుష్ప, కేజీఎఫ్ లాంటి సినిమాలను మా త్రం ప్రేరేపితం చేస్తాయని నిరూపిస్తున్నారు స్మ గ్లర్లు. దీనికి నిదర్శనం ఆదివారం భద్రాచలం పట్టణంలోజరిగినసంఘటననే వివరాలలోకి వెళితే...

భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని బ్రిడ్జి వద్ద ఎక్సైజ్ సిబ్బంది వాహన తనిఖీలు చేపడుతున్న క్రమంలో ఆర్బీటీ 231 13 అనే ఆర్సీ నెంబర్ గల ఒక ట్రాలీ టాక్టర్‌ను తనిఖీ చేశారు. సిబ్బందికు అనుమానం వచ్చి ట్రాలీని లేపి చూడగా నిషేధిత ఎండు గంజాయి దర్శనమిచ్చింది. దీంతో వెంటనే ట్రాక్టర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని స్థానిక ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించి గంజాయి బరువు అంచనా వేశారు. ఎక్సైజ్ ఉన్నతాధికారులు మాట్లాడుతూ .. ఎండు గంజాయి 155 కేజీలు లభ్యమైందని వెల్లడించారు. ఇది చూసిన స్థానికులు పుష్ప సిని మాలను మైమరిపిస్తున్నా రని విస్మయానికి లోన య్యారు. వివరాలు వెల్లడించిన వారిలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ భద్రాద్రికొత్తగూడెం జిల్లా సూపరిటెండెంట్ ఆఫీసర్ జానయ్య, జిల్లా అసిస్టెంట్ సూపరిటెండెంట్ ఆఫీసర్ పీ.కరం చంద్, భద్రాచలం ఎక్సైజ్ సీఐ రహీము న్నీసాభేగం, ఎక్సైజ్ ఎస్సై అల్లూరి సీతారామ రాజు, సిబ్బంది అలీమ్, వీరబాబు, బాబు, నాగేశ్వరరావు, లలిత ఉన్నారు.



# ఇలా ఉంటే రోగాలు రావా...?

**- చెత్తాచెదారంతో విద్యార్థుల సహజీవనం**

**- పట్టించుకోని అధికారులు**

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 11 - ప్రభాతవార్త:**

షెడ్యూల్‌క్యాస్ట్ డెవలప్‌మెంట్ వసతి గృహాలు చెత్తాచెదారాలకు నిలయాలుగా మారుతున్నాయి. రెండు హాస్టల్లకు, అస స్టెంట్ షెడ్యూల్ కాస్ట్ డెవలప్‌మెంట్ అది .కారి ఇంచార్జిగా ఉన్నా బాగుపడటం లేదు. కొత్తగూడెంలోని ఎస్సీ హాస్టళ్ల పరిస్థి తి, దుస్తితి ఇది. పరిశుభ్రంగా ఉంచకపోతే అంటురోగాలు ప్రబలవా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. హాస్టళ్లలో ఉన్న చెత్తా చెదారాన్ని పరిశీలించిన తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటా శివశంకర్ అధికారుల తీరును ఎండగట్టారు. జిల్లా నడిబొడ్డున ఉన్న ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ



సంక్షేమ వసతి గృహాల్లో మురికి కూపాలుగా చెత్తాచెదా రానికి నిలయాలుగా మారాయని, అసలే వర్షాకాలంలో విద్యార్థులు పరిశ ుభ్రంగా ఉండకపోయినా హాస్టల్స్ పరిశు భ్రంగా ఉంచకపోయినా హాస్టల్ పరిసరాలు ప్రాం తాలు చెత్త, పిచ్చి మొక్కలతో విద్యా ర్థుల నిర్లక్ష్యంతో వార్డెన్ అసమర్థతతో మొ త్తం హాస్టళ్ కంపు కొడుతున్నాయి. విద్యా ర్థుల ప్రాణాలకు ఎవరు



గ్యారెంటీ అని ఆయన ప్రశ్నించారు. డెంగ్యూ, మలేరి యా, విష జ్వరాలతో విద్యార్థులు అరచే తిలో ప్రా ణాలు పెట్టుకొని చదువు కుం టుంటే హాస్ట ల్ పరిసర ప్రాంతాలను శుభ్ర పర్చకుండా హాస్టల్ వార్డెన్ ఏం చేస్తున్నా రని ప్రశ్ని ంచారు. మెనూ విషయంలో కూడా జాగ్ర త్తలు పాటించడం లేదని, అధి కారుల ఆదే శాలను బేఖాతరు చేస్తున్నారని, విద్యా ర్థులకు వేడివేడి భోజనం అందించాలని డిమాండ్ చేశారు.

## నేరాలు-దారుణాలు

# ఆపరేషన్ కగార్ మోసపు ఎత్తుగడలతో ప్రజా యుద్ధాన్ని ఆపలేరు

**-విప్లవ ద్రోహులను, కోవర్టులను పార్టీ, ప్రజలు ఎన్నటికీ క్షమించరు**

**-మావోయిస్టు నేత ఆజాద్**

**చర్ల, ప్రభాతవార్త :**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యూహాత్మక సూరజ్ కండ్ బహుముఖ దాడిలో ఆపరేషన్ కగార్ మోసపు ఎత్తుగడలతో ప్రజా యుద్ధాన్ని నిర్మూలించలేదని, విప్లవ ద్రోహులను, కోవర్టులను పార్టీ, ప్రజలు ఎన్నటికీ క్షమించరని సీపీఐ (మావోయిస్టు) భద్రాద్రికొత్తగూడెం - అల్లూరి సీతారామరాజు జిల్లా డివిజన్ కార్యదర్శి ఆజాద్ పేరిట పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొని ఉంది. మావోయిస్టు పార్టీ నుంచి వెలిపోయి, కొందరు అరెస్టు అయి ఇన్‌ఫార్మర్‌లుగా మారిన వారి సమాచారం మా వద్ద ఉందని తెలిపారు. భారత దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవ విజయానికై పోరాడుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు)నీ నిర్మూలించే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యూహాత్మక సూరజ్‌కండ్ బహుముఖ దాడిలో భాగంగా ఆపరేషన్ కగార్ దాడిని ప్రజలపై, పార్టీపై ఆఖరి యుద్ధాన్ని ప్రకటించిందని, దేశంలోని ఆకలి చావులను, నిరుద్యోగాన్ని నిర్మూలించలేని ఈ దోపిడీ పాలక వార్గలు ప్రజా పోరాటాలను నిర్మూలించడానికి ఎందుకంతా శ్రద్ధ వహిస్తున్నాయని, అమాయక ఆదివాసీ ప్రజలను, పార్టీ కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేసి, డబ్బుల ఆశ చూపించి ఇన్ఫార్మార్స్‌గా, కోవర్టులుగా తయారు చేసి నిజాయితీ లేని మనిషిగా, భవిషన్యత్తు తెలియని అంధకారంలోకి నెట్టివేస్తున్నారని ఆరోపించారు.ఈ మోసపుకారి యుద్ధము పార్టీకి, ప్రజలకు కొత్తేమి కాదని, మీ మోసపు ఎత్తుగడలతో విప్లవోద్యమాన్ని నిర్మూలించలేరని, ప్రపంచ చరిత్రలో ఏ యుద్ధ చరిత్రను చదివిన అంతిమంగా ప్రజలదే విజయమనేదే జగమేరిగిన సతన్యమేనని, భారత అర్ధ వలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థ కూలిపోక తప్పదని, నూతన ప్రజాస్వామిక విప్లవం రాక తప్పదని పేర్కొన్నారు.

# సక్రునాయక్ ఆత్మకు శాంతి చేకూరాలి

**రఘునాథపాలెం ఆగష్టు 11, ప్రభాతవార్త :**



ఆదివారం రఘునాథపాలెం మండలంలోని సూర్యతండ గ్రామంలో మాజీ సర్పంచ్ స్వర్గియులు శ్రీ ఆంగోత్ సక్రునాయక్ ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి యొక్క ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్థించారు. కూరగాయలు, వ్యవసాయం పట్ల రైతులకు అవగాహన కల్పించినందుకు రాష్ట్ర ప్రభుత్వం సక్రు నాయక్ ని రాష్ట్ర ఉత్తమ రైతు అవార్డు గ్రహీతగా ఎంపికయ్యారు అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాట్లాడాతూ వారి యొక్క సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంచుకొండ మాజీ సర్పంచ్ వాంకుడోత్ దీప్లనాయక్, ఈర్లపుడి మాజీ సర్పంచ్ కేలోత్ దేవ్‌సింగ్ నాయక్, ఖమ్మం అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ కోటేష్ నాయక్, ఖమ్మం అసెంబ్లీ సోషల్‌మీడియా కో ఆర్డినేటర్ భూక్యా చిన్నయ్య నాయక్, వివి పాలెం మాజీ ఎంపిటిసి హనుమంతరావు, మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగీలాల్, చిట్టిబాబు, శివలాల్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజల ఆశీస్సులతోనే అభివృద్ధి చేశాం

**-ఐదేళ్ళ కాలం కార్యకర్తలు అండగా నిలబడ్డారు**

**-ప్రజాప్రతినిధిగా ఉంటూ సేవలందించాను**

**-మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

మండల అభివృద్ధి విషయంలో మండల ప్రజల పూర్తి సహకారంతో గడిచిన ఐదేళ్ళ కాలం ఎన్నో అభివృద్ధి నిధులు మండలానికి తీసుకొచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలోని ఆమె కార్యాలయంలో మొరంపల్లి బంజర గ్రామస్తులు ఏర్పాటు చేసిన పదవి విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటిగా బంజర్ గ్రామస్తులు మాట్లాడుతూ .. పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా ఎప్పుడు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన తాను ముందుండి అండగా నిలబడటమే కాకుండా సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేసిన ఏకైక జడ్పీటీసీగా పేరుగాంచిన మండల ప్రజల అదృష్టం అన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలలో పదవి బాద్యతలు చేపట్టిన మొదటి రెండు సంవత్సరాలు కరోనా మహమ్మారి ప్రజలు ఇంటికే పరిమితం



కావడంతో కరోనా వైరస్‌ను లెక్క చేయకుండా తన్నున్నానంటూ ఇంటింటికి తిరిగి నిత్యవసర సరుకులు అందించి మనోధైర్యాన్ని ఇచ్చారన్నారు. క్రమక్రమంగా కరోనా వైరస్ ప్రభావం తగ్గిపోయి కుదుటబడే లోపులో బూర్గంపహాడ్ మండలంకు ఉప్పెన లాగా గోదావరి విలయతాండవం చేయడంలో ముంపు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి మెరుగైన సౌకర్యాలు అందించడమే కాకుండా గోదావరి పట్టిన ప్రాంతాలను పర్యవేక్షించే బాధిత కుటుంబాలకే ప్రభుత్వం నుంచి వచ్చిన నష్టపరిహార్ని దగ్గరుండి ఏ మండలంలో లేనటువంటి అభివృద్ధి పనులు బూర్గంపహాడ్ మండలానికి తీసుకువచ్చి అభివృద్ధి చేసిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. కార్యకర్తలను కంటిలో పెట్టుకుని కాపాడుకునే మహిళా శిరోమణి అభివర్ణించారు. ఎక్కడ ఎలాంటి కుటుంబానికి ఆపద వచ్చినా ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి భరోసా కల్పించిన సేవకురాలు అని ప్రశ్నించారు. గెలుపు, ఓటములు సర్వసాధారమే కానీ పదవి ఉన్నంత కాలంలో ఎంత పేరు తెచ్చుకున్నది ఒకటే ప్రతి ఒక్కరు గమనించాలని అన్నారు. పలువురు పూలదండ వేసి పుష్పగుచ్చులందించి శాలువాలు కప్పి మేముంటోళ్ళు అందించి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ .. కష్టకాలంలో అండగా ఉన్న కార్యకర్తలను ఎప్పుడు గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని అన్నారు.

ఐదేళ్ళ పదవి కాలం ఎలాంటి మచ్చ లేకుండా గడిచిందంటే దానికి కార్యకర్తల అండదండలేనని అన్నారు. పదవి ఉన్నా లేకున్నా తాను తన భర్త రామకొండారెడ్డి ఎల్లప్పుడు ప్రజలకు అండగా ఉండి సేవలందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మొరంపల్లి బంజర బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కైపు ఖగేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బత్తుల రామకొండారెడ్డి, పేరం రామిరెడ్డి, కైపు నాగిరెడ్డి, చేతులపెద్ద వీర్రాజు, మూల లక్ష్మీరెడ్డి, గంటా రమేష్, ఆవుల మహేష్‌రెడ్డి, కామిరెడ్డి సంజీవరెడ్డి, శనగ అప్పారావు, గంగుల చంద్రశేఖర్‌రెడ్డి, గోనె రాజేష్, గిరి, కామసాని వెంకటేశ్వర్లు, బొర్ర భద్రయ్య, బండారి సోమయ్య, జమాల్ మౌలానా, లక్ష్మీరెడ్డి, నరసింహారెడ్డి, బొజ్జ ప్రసాద్, రాజా, పొక్కుల రవి, వెంకట్రావు, కంటి శ్రీను, అశోక్, సత్యనారాయణ, లావణ్య, తుమ్మల పున్నమ్మ, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాదిగల ఆత్మీయ అభినందన సభ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



ఎస్సీ రిజర్వేషన్‌ల వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును హర్షిస్తూ భద్రాచలం పట్టణంలో మాదిగల ఆత్మీయ అభినందన సభ ఆదివారం ఘనంగా జరిగింది. ముందుగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ర్యాలీనిర్వహిచారు. భద్రాచలం నియోజకవర్గం పరిధిలో వర్గీకరణ కోసం 30 సంవత్సరాల ఉద్యమంలో పాల్గొని అమరులైన మాదిగ అమరవీరులకు ఘననివాళులు అర్పించారు. ఉద్యమంలో పాల్గొన్న వారిని సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. వర్గీకరణ కోసం మాదిగ ఉద్యోగులు ఉద్యమంలో ఎనలేని పాత్ర పోషించారన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీరుప్ను రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని కోరారు. చదువుకున్న మాదిగ నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని, వర్గీకరణ అమలయితే విద్యా అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. భవిష్యత్తు కాలంలో మాదిగలు అభివృద్ధి పథంలో ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డా.ఆర్.నారాయణరావు, భీమపాక పెదరాజు, గద్దల నరసింహారావు, ఎక్కిరాల శ్రీనివాసరావు, ఐనంపూడి జపాన్‌రావు, కోట దేవదానం, నహిమియా, ఉదయ్, రావులపల్లి సత్యం, ముద్దా పిచ్చయ్య, చాట్ల రవికుమార్, అలవాల రాజా, కొమ్మగిరి వెంకటేశ్వర్లు, అవులూరి సత్యనారాయణ, గడ్డం వెంకటేశ్వర్లు, మండల రవికుమార్, కోట ప్రభాకర్, గుగ్గిళ్ళ నరేంద్ర, మచ్చ వీర్రాజు, కొప్పుల తిరుపతి, కొప్పుల మల్లూరి, పేరాల నాగరాజు, కోటా కిషోర్, కొప్పుల వెంకట్, మేకల లత తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన దర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరుకావాలి

**-ఐటిడిఏ పీవో బీ.రాహుల్**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



12వ తేదీ సోమవారం ఐటిడిఏ కార్యాలయం భద్రాచలంలో నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల యూనిట్ అధికారులు సకాలంలో హాజరు కావాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన అన్నారు. ఉదయం 10.30 గంటలకు గిరిజన దర్బార్ ప్రారంభమవుతుందని పీవో పేర్కొన్నారు.

## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ఆదివారం రంగారెడ్డిమణికొండ జిల్లా వాస్తవ్యులు కే.సునీల్‌దుర్గేష్, రాధాదేవి దంపతులు రూ.50వేల విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

## జిల్లాలో మంత్రుల పర్యటనను విజయవంతం చేయండి

**-పొదెం వీరయ్య**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



సోమవారం భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులు పర్యటించనున్న సందర్భంగా జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాలు తప్పకుండా మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య ఆదివారం ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. మధ్యాహ్నం 1.30 గంటలకు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వార్ల దర్శనం, ప్రసాద్ పథకం (ఆలయ పర్యాటకం, మౌళిక సదుపాయాల అభివృద్ధి మొదలైన పనుల పరిశీలన), మధ్యాహ్నం 3.10 గంటలకు కిన్నెరసాని సరస్సు, ఇతర పర్యాటక ప్రాజెక్టులు, బోటింగ్ పరిశీలన, సాయంత్రం 5 గంటలకు ఇల్లందు క్రాస్ రోడ్డులోని కొత్తగూడెం బడ్జెట్ హోటల్, కన్వెన్షన్‌హాల్, ఇతర టూరిజం పోరోజెక్ట్‌ల తనిఖీలలో పాల్గొననున్నట్లు పొదెం వీరయ్య వివరించారు.

## నేడు జరిగే ఒకరోజు సమ్మెను జయప్రదం చేయండి

*సారపాక, ప్రభాతవార్త :*

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 8 నెలలు అవుతున్నా ఎన్నికలకు ముందు గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన వేతనాల పెంపు, మల్టీ పర్పస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా వ్యాప్తంగా జరిగే ఒక్క రోజు సమ్మెను జయప్రదం చేయాలని గ్రామపంచాయతీ కార్మికుల, ఉద్యోగుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.జే.రమేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. సారపాక గ్రామపంచాయతీ కార్మికుల జనరల్ బాడీ సమావేశానికి హాజరైన రమేష్ మాట్లాడుతూ .. కార్మికుల సమస్యలపై గ ప్రభుత్వంలో నిరవధిక సమ్మెలు చేసి కొన్ని అయినా సాధించుకున్నారని, అదే స్ఫూర్తితో రాబోయే కాలంలో ఐక్య పోరాటాలకు సిద్ధమై పరిష్కరించుకోవాలని కార్మికులకు పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు, యూనియన్ నాయకులు సురేష్, చారి, రాము, యాకబ్, లక్ష్మీ, పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్త్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# పర్ణశాలలో నారచీరల ప్రదేశం దర్శనం పునఃప్రారంభం

-గత నెల రోజులుగా నీటిలో ఉన్న నారచీరల ప్రదేశం

-సీతవాగు ఉధృతి తగ్గడంతో సందర్శనాలు పునఃప్రారంభం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు అనుబంధ దేవాలయమైన దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో సీతవాగు వద్ద ఉన్న సీతమ్మవారి నారచీరల ప్రదేశంకు భక్తుల సందర్శన ఆదివారం పునఃప్రారంభం అయ్యింది. గత నెల రోజులుగా భారీ వర్షాలు, వరదలు వల్ల సీతవాగు పొంగి ప్రవహించడంతో సీతమ్మవారి నారచీరల ప్రదేశం నీటమునిగింది. దీంతో ఆ ప్రదేశం వద్దకు భక్తులను అనుమతించలేదు. కాగా .. ఆదివారం సీతవాగు ఉధృతి తగ్గడంతో నారచీరల ప్రదేశం వద్ద నీటిప్రవాహం తగ్గుముఖం పట్టడంతో భక్తుల సందర్శనానికి దేవాలయ అధికారులు అనుమతి ఇచ్చారు. దీంతో నారచీరల ప్రదేశం సందడి వాతావరణం నెలకొని ఉంది. ఎంతో సుదూర ప్రాంతాల నుంచి పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులు స్వామి వారి దర్శనం అనంతరం సీతమ్మవారి నారచీరల ప్రదేశం, పంచవటి కుటీరాన్ని సందర్శించడం ఆనవాయితీగా వస్తుంది. గత నెల రోజులుగా కేవలం స్వామి వారి దర్శనం కుటీర సందర్శన మాత్రమే అధికారులు అనుమతి ఇచ్చారు. తిరిగి నారచీరల ప్రదేశం కూడా భక్తులకు అనుమతి ఇవ్వడంతో భక్తులు సంతోషాన్ని వ్యక్త పరుస్తున్నారు.




## కబడ్డీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

దుగ్గొండి, ఆగస్టు 11, ప్రభాతవార్త



మండలంలోని నాచినపల్లి గ్రామానికి చెందిన రాంరెడ్డి రాంరెడ్డి వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఐన సందర్భంగా గిర్నిబావిలో ఆదివారం దుగ్గొండి ప్రైవేటు పీఈటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శాలువాలతో సన్మానం చేశారు. కాగా వెంకటాపురం గ్రామానికి చెందిన కక్కెర్ల మల్లికార్జున్, సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారన్నారు. ఈ సందర్భంగా జిల్లా కబడ్డీ అధ్యక్షుడు రాంరెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత కబడ్డీ క్రీడాకారులకు అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందిస్తామన్నారు. కబడ్డీ క్రీడాకారుల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతామన్నారు. జిల్లా కారుల నైపుణ్యం పెంపొందించే విధంగా అహర్నిషలు కృషి చేయాలన్నారు. కబడ్డీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నా ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లాఖాన్‌ను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పుప్పాల ఎల్లయ్య, యాదగిరి కుమారస్వామి, నర్సింహారెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, సమ్మాలు, జనార్దన్‌రెడ్డి, వీరారెడ్డి, వెంకటేశ్వర్లు, రాజయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు ఇటుకాల దేవేందర్, కార్తిక్, వినోద్, రాజేందర్, పవన్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రుల కళ నెరవేర్చాలి

-ట్రైకార్ జనరల్ మేనేజర్ కుంజా శంకర్‌రావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని తల్లిదండ్రుల కళలను నెరవేర్చాలని ట్రైకార్ జనరల్ మేనేజర్ కుంజా శంకర్‌రావు విద్యార్థులకు సూచించారు. దుమ్ముగూడెం మండల పరిధిలోని కొత్తపల్లి గిరిజన బాలుర వసతిగృహాన్ని ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శనివారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుంజా దీపక్ అనే విద్యార్థి మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. విద్యార్థి దీపక్ మృతి బాధాకరమని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులు, అందరూ విద్యార్థులను క్రమశిక్షణతో చదివించి వారి ఉన్నత ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. పాఠశాల చుట్టూ ప్రహారీ ఎత్తు పెంచడానికి ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్‌తో మాట్లాడి నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వాలీబాల్ క్రీడ కోసం క్రీడాసామగ్రి నిమిత్తం రూ.1000లను పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్.ఎం వీరభద్రం, పూనెం నాగేశ్వరరావు, కుర్సం లక్ష్మణ్‌రావు, పిచోడి లక్ష్మయ్య, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్రా సారపాక ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

-ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ఐటిసి అనుబంధ సంస్థ రోటరీ క్లబ్ ఆఫ్ ఇన్ భద్ర, రోటరాక్ట్ క్లబ్ సంయుక్తంగా తాళ్లగొమ్మూరు, కోయగూడెం ప్రజల కొరకు ఆదివారం స్థానిక రైతు వేదిక నందు మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపును పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐటీసీ సంస్థ రోటరీ క్లబ్ ఇన్ భద్ర చేస్తున్న సేవలను కొనియాడారు. అనంతరం రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ డివిఎం నాయుడు మాట్లాడుతూ.. ఈ మెడికల్ క్యాంప్ మొత్తం 305 మంది వైద్య సేవలను వినియోగించుకోవడం జరిగిందని, వారికి ఉచితంగా మందులను ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ యూనిట్ హెడ్ ప్రణవ్ శర్మ, జనరల్ మేనేజర్ శ్యామ్ కిరణ్, రోటరీ క్లబ్ సెక్రటరీ ఏ.సాయిరామ్, రోటరీ సభ్యులు చెంగల్‌రావు, రంజిత్, దేవిడ్ ఆలివర్, శివశంకర్, ఐటిసి డాక్టర్లు విజయ్ కుమార్, నిఖిల్, అమృత తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తే చర్యలు

దుగ్గొండి, ఆగస్టు 11, ప్రభాతవార్త



రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని నాచినపల్లి గ్రామంలో ఆదివారం దుగ్గొండి పోలీసులు సమాచారం ఇచ్చిన మేరకు లక్క నరేష్ ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని నాచినపల్లి నుండి పది క్వింటాళ్ల బియ్యాన్ని టాటా ఏసీలో తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారన్నారు. పది క్వింటాళ్ల బియ్యం విలువ 30 వేలు ఉంటుందన్నారు. వెంటనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారన్నారు. కాగా మండలంలోని మహ్మదాపురం గ్రామంలో కమ్మపల్లి గ్రామానికి చెందిన అల్లె మహేందర్ ప్రభుత్వ రేషన్ బియ్యం మహ్మదాపురం గ్రామంలో ప్రతి ఇంటింటికి తిరిగి నాలుగు క్వింటాళ్ల బియ్యాన్ని కొనుగోలు చేసి అక్రమంగా తరలిస్తున్న క్రమంలో పట్టుకున్నారన్నారు. దాని విలువ రూపాయలు 12వేలు ఉంటుందన్నారు. కేసు నమోదు చేసి సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగించారన్నారు. పోలీసులు రాజశేఖర్, రవి తదితరులు ఉన్నారు.

## పంచాయతీ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

-సీఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్

-12న జరిగే జిల్లా వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

భద్రాచలంర్రెం, ప్రభాతవార్త:

గ్రామపంచాయతీ కార్మికులు అనేక సంవత్సరాలుగా ఎన్నో ఆందోళనలు పోరాటాలు చేసిన గాని, వారి సమస్యలు పరిష్కారం కావడం లేదని, అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా జరిగే 12న ఒకరోజు సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన జనరల్ బాడీని ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులు అనేక సంవత్సరాలుగా తమను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు శ్రీనివాస్, సాయి, చెన్నకేశవులు, ప్రేమ్, వర రాజు, విజయ, అనసూయ ఆదినారాయణ, మనోజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, ఎంపీటీసీ సభ్యులకు పదవి విరమణ

మండల టీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో సన్మానం

బోనకల్, ఆగస్టు 11, ప్రభాతవార్త :



జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, ఎంపీటీసీ సభ్యులకు పదవి విరమణ సందర్భంగా ఆళ్ళపాడు గ్రామంలో మండల టీఆర్ఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు బానోత్ కొండ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీ జంగా రవి, మండల నాయకులు పారా ప్రసాద్, వేమూరి ప్రసాద్, ఇటుకుల శ్రీనివాసరావు, కంచర్ల బాబు, గద్దల వెంకటేశ్వర్లు, తన్నీరు పుల్లారావు, కొనకంచి నాగరాజు, యువత అధ్యక్షులు షేక్ నజీర్, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచులు రవి, నరహోత్తమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీపై రైతులు ఆందోళనకు గురికావద్దు

నల్లబెల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త

రుణమాఫీలో జరిగిన తప్పులను సరిచేసుందకు ప్రభుత్వం నెల రోజుల గడువు ఇచ్చింది, రైతులు ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని నల్లబెల్లి పిఏసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 35 ఏళ్లకు సంబంధించిన పంట రుణాల మంజూరికి సంబంధించిన రికార్డులు కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని, అభ్యంతరాలు ఉన్న రైతులు వచ్చి పరిశీలించుకోవచ్చని తెలిపారు. పంట రుణాల మాఫీ కోసం ఆధార్ కార్డులు, ఆన్‌లైన్ చేసే క్రమంలో జరిగిన పొరపాట్లను సిబ్బంది సరి చేస్తున్నారని తెలిపారు. కొందరు వ్యక్తులు, రైతులకు తప్పుడు సమాచారాన్ని చేరవేస్తూ గత పది రోజులుగా అధికారులను ఇబ్బందికి గురి చేస్తున్నారని ఆరోపించారు. రైతులు తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. అక్రమంగా సిబ్బందితో పాటు తనపై పోలీసులు పెట్టిన కేసును ఎదుర్కొంటున్నారు. సహకార సంఘంలో ఎలాంటి అవినీతి అక్రమాలు జరగలేదని తెలిపారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ముత్యాల సాంబయ్య, భూక్య దేవ్‌సింగ్, ఉప్పుల రవి, శ్రీపతి, కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

రుద్రంపూర్, ఆగస్టు 11 - ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు, నాయకులు పనిచేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి బైరి నిర్మల, పట్టణ అధ్యక్షుడు గొడుగు శ్రీధర్‌లు అన్నారు. చుంచుపల్లి మండల బీజేపీ



కార్యకర్తల సమావేశాన్ని మండల ప్రధాన కార్యదర్శి బడే రమేష్ అధ్యక్షతన గౌతంపూర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కేశవ సత్యనారాయణ, స్వప్న,. వెంకన్న, సొప్పరి క్రాంతి, పొన్నగంటి రాజు, సుంకరి శ్రీనివాస్, రతన్ పాసి, గంట శ్రీనివాస్, బడే మురళి పాల్గొన్నారు.

## 40 ఏళ్ల తర్వాత కలుసుకున్న స్నేహితులు

కొత్తగూడెం, ఆగస్టు 11 - ప్రభాతవార్త:
అదో అపూర్వ కలయిక. నాలుగు దశాబ్దాల తర్వాత వారంతా కలుసుకున్నారు. పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. ఇల్లెందు పట్టణం కళాసి బస్తీలోని బీయూపీఎస్ పాఠశాలలో 1984-85 బ్యాచ్‌కు చెందిన



ఏడో తరగతి విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. స్కూల్ దగ్గర ఫోటోలు దిగారు. కోట మైసమ్మ అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. తమతో చదివి మృతి చెందిన తోటి స్నేహితులతో పాటు తమకు చదువు చెప్పిన మృతి చెందిన గురువులకు నివాళులర్పించారు. ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి వరకు గల తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సరదాగా గడిపారు. భవిష్యత్తులో తమ బ్యాచ్ తరపున సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పోతు రాజేందర్, రాజశేఖర్, సంజీవరెడ్డి, బాన శ్రీనివాస్, గందె సదానందం, యాకూబ్ పాషా, సిలివేరి పూర్ణచందర్‌రావు, శివ, సుదర్శన్, వ్యమసాని కిరణ్, రాజేష్, లాహోటి పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ఆళ్ళపల్లి అగష్టు 11 ప్రభాతవార్త:
మండల కేంద్రంలో అనారోగ్యముతో బాధపడుతూ వివిధ వైద్యశాలలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వచ్చిన చెక్కులను ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యలయంలో



కాంగ్రెస్ పార్టీ మండల కో ప్రచార కమిటి అధ్యక్షులు వాసం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆళ్ళపల్లి మర్కోడు గ్రామాలకి చెందిన ఊకే భాయమ్మ ఈసం సరిత, చీమల రామయ్య, తాళ్లపల్లి వీరలక్ష్మీ,తాళ్ళపల్లి రవి ,బోబ్బిలి వెంకటయ్యలకు మొత్తం 6 లబ్దిదారులకు 250,000 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ దేయమని సీఎం సహాయనిధి పేదల ఆరోగ్యానికి పెద్ద పీటని పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని కార్పోరేట్ చికిత్సలు ఉచితంగా అందించేటందుకు హెల్త్‌కార్డులు ఎర్పాటు చేస్తున్నామని పేదల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు వెన్నంటే ఉంటుందని వారన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఉర్దూఘర్‌లో నయీంఖురేసి జన్మదిన వేడుకలు

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 11 - ప్రభాతవార్త:
పట్టణంలోని ఉర్దూఘర్‌లో రాష్ట్ర మైనార్టీ నాయకులు ఉర్దూఘర్ చైర్మన్ నయీంఖురేషీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువకప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండీ కరీం పాషా, జానీపాషా, గౌస్ మొయినుద్దీన్, అక్బర్ భాయ్, దావూద్, ఖమర్, అయూబ్ భాయ్, గోరె భాయ్, అమీర్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.



## వజ్రాలగుట్టపై ఎగిరిన మువ్వన్నెల జెండా

### - ఎండీ రజాక్ ఆధ్వర్యంలో 26 అడుగుల జెండా

రుద్రంపూర్, ఆగస్టు 11 - ప్రభాతవార్త:
రుద్రంపూర్‌లోని పాల లచ్చమ్మ గ్రౌండ్ దగ్గర ఉన్నటువంటి వజ్రాల గుట్టపై 2022 ఆగస్టు నెలలో 26 ఫీట్లు ఉన్నటువంటి జెండాను ఎండీ రజాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ప్రతీ సంవత్సరం లాగానే ఆదివారం కూడా నూతన జెండాను ఎగురవేశారు. ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే ఈ స్వాతంత్ర్యం. దేశభక్తికి, స్వరోతముఖాభివృద్ధికి మనమందరం కృషి చేస్తూనే భావితరాల వారికి మార్గదర్శకంగా ఉండాలని తెలపడం జరిగింది. మూడు రంగుల జెండాతోనే జాతీయ పండుగ ఎందుకు ఏసుకోవాలనే ప్రశ్న చాలా మందిలో తలెత్తొచ్చు. కానీ ఆ రంగుల్లో ఓ అందం ఉంది. ఆకర్షణ ఉంది. అంతకుమించి ఓ జాతి అస్తిత్వం, ఐకమత్యం, ధర్మం దాగి ఉన్నాయి. ఇంకా చెప్పాలంటే భారతజాతి ఆశల్నీ ఆశయాల్ని ప్రతిబింబించే ప్రకాశవంతమైన వర్ణాలివి. జాతీయ పతాకంలోని పై పట్టీలో ఉన్న కాషాయం దేశం పట్ల ప్రజల త్యాగాన్ని, ఆత్మస్థైర్యాన్ని ప్రతిబింబిస్తే మధ్యలోని తెలుపు స్వచ్ఛతని, శాంతిని, నిజాయితీని చాటుతుంది. కిందనే ఉన్న ఆకుపచ్చ విశ్వసనీయతని, ప్రకృతిని, పాడిపంటల్ని, సంపదని సూచిస్తుంది. మానవధర్మాన్ని ప్రబోధించే అశోకుడి ధర్మచక్రం నీలిరంగులో నిజాయితీకి ప్రతీకగా నిలుస్తుంది. విజయీ విశ్వతిరంగా ప్యారా... జెండా ఊంచా రహే హమారా... అంటూ ఆనందంగా జెండాను ఎగురవేసి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, చిలక రాజయ్య, గౌతమ్, హనోకు రాజు, డాక్టర్ రాము, ఈశ్వర్, కుమార్, ఆరె నాగభూషణం, రాహుల్, ఆముదాల శివ, బండ్ల వెంకట్, అంతడుపుల శివ, టైలర్ చోటి, రామ్ సందీప్, దీపు, విశాల్, సాగర్, జునైద్, దినేష్, చందు, లడ్డూ, మణికంఠ, రంజిత్, శశాంక్, వికాస్, కోరి పాల్గొన్నారు.



-




## యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో జిల్లా జనరల్ సెక్రటరీగా పోటీ చేస్తున్న గులాం మతీన్

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 11 - ప్రభాతవార్త:
జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గంలో జూలై 14 నుంచి సెప్టెంబర్ 14వ తేదీ వరకు యూత్ కాంగ్రెస్ ఎన్నికలు జరుగుతున్నాయి. కొత్తగూడెం



నియోజకవర్గ వాసి, యూత్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రటరీగా గులాం మతీన్ పోటీ చేస్తున్నారు. యూత్ నాయకులు తనను ఆదరించి మీ అమూల్యమైన ఓట్లు వేయాలని ఆయన వేడుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పది సంవత్సరాలుగా పార్టీ కోసం అనునిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేశానని, అదే విధంగా విద్యార్థుల కోసం వారి సమస్యల పరిష్కారంలో కృషి చేశారు. ఎవరికి ఏమైనా సమస్య వచ్చినా వారికి అండగా నిలిచారు. మొదటి నుంచి కూడా కాంగ్రెస్ పార్టీ మీద అభిమానంతో అధికారంలో లేకపోయినా అధికార పార్టీ వారు ఎన్ని ఇబ్బందులు పెట్టినా పార్టీని నమ్ముకొని నిలిచారు. వరంగల్‌లో రాహుల్‌గాంధీ రైతు గర్జన సభకు భారీగా యువతను తీసుకొని వెళ్లి సభ విజయవంతానికి కృషి చేశారు. అదే విధంగా రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి చేసిన పాదయాత్రలో ఆయనతో పాటు భారీగా యూత్ కూడా పాల్గొనడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అత్యధిక సభ్యత్వాలు చేసినందుకు సీఎం ప్రశంసా పత్రం కూడా అందించారు. కేవలం కాంగ్రెస్ పార్ట అంటే తనకు ఇష్టం అభిమానం, యువత ఆలోచన చేయండి.. మీకు ప్రతి సమస్యలో తోడుగా ఉండి మీకు అండగా నిలుస్తూ నన్ను ఆదరించండి. కరోనా కాలంలో ఎందరికో అండా నిలిచాడు. నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంలో కీలకపాత్ర పోషించారు.

## వైభవంగా ముత్యాలమ్మతల్లి భోనాల పండుగా

ఆళ్ళపల్లి అగష్టు 11 ప్రభాతవార్త:
మండలకేంద్రంలో ఆళ్ళపల్లి మర్కోడు గ్రామంలో అంగరంగా వైభవంగా ముత్యాలమ్మ తల్లి భోనాల పండుగా ఆదివారం ఘణంగా నిర్వహించారు. శ్రావణమాసం వచ్చిందంటే మొదటగా ముత్యాలమ్మ తల్లి భోనాల పండుగా మొదలైనట్లె భోనాల పండుగా అనగానే ప్రతి ఇంట్లో ఆడబిడ్డలు అళ్ళులు మనవళ్ళు మనవరాల్లు బందు మిత్రులతో కలిసి ఆనందోత్సవాలతో ప్రతి ఇంటికి మామిడాకుల తోరనాలతో కట్టుకోని ఇల్లు అలంకారంగా ఉంచుకోని మహిళలు భక్తి శ్రద్దలతో ఒక్క పోద్దులతో ఉండి ప్రతి ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామంలో ఉన్న మహిళలందరు ముత్యలమ్మ తల్లికి నైవేద్యాన్ని వండి భోనానికి పసుపు కుంకమ పూలు వేపాకులతో అలంకరించి మహిళలు తలపై పెట్టుకోని డప్పు చప్పుల్ల వాయిద్యాల మద్య ఊరేగింపుగా ఆనందోత్సవాలతో అమ్మవారి గుడి సన్నిదానముకు చేరుకోని అమ్మవారికి పసుపు కుంకములతో గాజులు చీరలు నైవేద్యము సమర్పించి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాళ్ళపల్లి వెంకన్న, క్రిష్ణహరి తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో ముగ్గురు మంత్రుల విస్తృత పర్యటన



- సీతారామా ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్ ట్రయల్ రన్
- పాల్గొన్న మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, తుమ్మల
- నేడు డిప్యూటీసీఎం జిల్లా పర్యటన

*కొత్తగూడెం, ఆగస్టు 11 - ప్రభాతవార్త:*

సీతారామా ఎత్తిపోతల పథకంలో భాగంగా జిల్లాలోని ములకలపల్లి మండలం పూసుగూడెంలో నిర్మించిన రెండవ ఎంప్‌హౌస్ ట్రయల్ రన్ కార్యక్రమాన్ని రాష్ట్ర నీటిపారుదలశాఖా, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ, సహకార, చేనేత శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, హౌసింగ్, సమాచారం, పౌర సరఫరాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివారెడ్డి, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజుతోకలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి బటన్ నొక్కి పంప్ హౌస్ ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ఇది చారిత్రాత్మక రోజు అని ఎన్నో దశాబ్దాల నుంచి గోదావరి జలాలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొన్ని లక్షల ఎకరాలలో పారటానికి ఇది ముందడుగుగా భావిస్తున్నానని అన్నారు. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎక్కువ ఆయకట్టుకు తక్కువ ఖర్చుతో నీరు అందించాలని దృడ సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మా ప్రభుత్వం యొక్క లక్ష్యం ప్రతీ ఏడాది 6 నుంచి 6.30 లక్షల కొతనత ఏర్పాటు చేయడమని అన్నారు. ఈ ఐదు సంవత్సరాలు కాలంలో పై నుంచి 35 లక్షల కొత్త ఆయకట్టుకు నీరు అందించడమే మాప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, క్యాబినేట్ మంత్రుల ముఖ్య లక్ష్యం అన్నారు. ఇందులో భాగంగానే సీతారామా ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ ట్రయల్‌రన్ వేయడం జరిగిందన్నారు. అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఉమ్మడి ఖమ్మం జిల్లాకు ఎట్టి పరిస్థితుల్లో గోదావరి జలాలను ఉపయోగించాలని ఉద్దేశంతో 2017లో ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన నిర్వహించామని అన్నారు. మొదటి ఐదు సంవత్సరాలు పనులు బాగానే నడిచిన తర్వాతే ఐదు సంవత్సరాలు నత్తనడకన సాగాయని అన్నారు. సీతారామా ఎత్తిపోతల పథకంలో భాగంగా కొత్తూరు, ఆర్‌కే రంగాపురం, పూసుగూడెం మూడు పంప్‌హౌస్‌ల ద్వారా గోదావరి జలాలను 104 కిలోమీటర్ల వరకు తీసుకెళ్లగలిగామన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 9.8 కిలోమీటర్ల దగ్గర మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా తుమ్మల చెరువుకు



పనులు జరుగుతున్నాయని, దానికి కొంత భూ సేకరణ, కెనాల్ పనులు పూర్తి చేస్తే అక్కడ సుమారు 15,795 ఎకరాలకు అశ్వాపురం మండలంలో సాగులోకి వస్తుందని అన్నారు. త్వరగా భూసేకరణ, టెండర్లు పూరినత చేయడం ద్వారా పై భాగానికి సాగునీరు అచ్చే అవకాశం ఉంటుందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ఆయన కోరారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయడం ద్వారా తక్కువ ఖర్చుతో లక్షా 20 వేల ఎకరాలపైన మీడియం ప్రాజెక్టులైన వైరా, లంకాసాగర్, నాగార్జునసాగర్ ఆయకట్టులకు నీరు ఇవ్వొచ్చని అన్నారు.

**రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...** ఈ రోజు రెండు, మూడు లిఫ్టు పంపుల ట్రయల్ రన్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల చిరకాలవాంఛ నెరవేరిందని అన్నారు. జలయజ్ఞంలో భాగంగా నాడు దివంగత నేత డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. దాన్ని గత ప్రభుత్వం రిలీజ్ అయిన పేరుతో సుమారు తొమ్మిది రెట్ల అధిక విషయంలో 18 వేల కోట్ల వ్యయంతో మొదలుపెట్టి దానికి తలాతోకా రెండు తెలియకుండా అకనకడ ఒక గుంట ఇక్కడ ఒక గుంట తవ్వుకుంటూ పోతే ఈ ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత వాటి అన్నింటిని సరిచేసి దీనిలో మొదటి ప్రాధాననయత దేనికి ఇస్తే బాగుటందని, సుమారు 8 వేల కోట్లు పైన గత ప్రభుత్వం నిరుపయోగంగా ఖర్చు పెట్టినా ప్రజల డబ్బును ప్రజలకు ఉపయోగపడే విధంగా సరిచేసి రాబోయే కొద్ది రోజుల్లో గౌరవ ముఖ్యమంత్రి ఏతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, నీటిపారుదల శాఖ సెక్రటరీ రాహుల్ బొజ్జ, స్పెషల్ సెక్రటరీ నీటిపారుదల శాఖ ప్రశాంత్ జీవన్ పాటిల్, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ అనీల్‌కుమార్, చీఫ్ ఇంజనీర్ విజయభాస్కర్, కొత్తగూడెం ఎస్ఈ శ్రీనివాసరెడ్డి, భద్రాచలం ఎస్ఈ వెంకటేశ్వర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

**- నేడు డిప్యూటీ సీఎం పర్యటన...**

సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మద్యపాన నిషేధ, పర్యాటకశాఖా మంత్రి జూపల్లి కృష్ణారావులు జిల్లాలో పర్యటించనున్నట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. మంత్రుల జిల్లా పర్యటన సందర్భంగా ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## సీతారామా, సీతమ్మ ప్రాజెక్టులతో ఒక్క చుక్కనీరు కూడా జిల్లాకు రాదు

- సీతారామా ప్రాజెక్టుతో జిల్లా రైతులకు ఉపయోగం లేదు
- జిల్లాలోని పంట పొలాలకు సాగునీరు అందించాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం

**పాల్వంచ టౌన్, ఆగస్టు 11 - ప్రభాతవార్త:** సీతారామ, సీతమ్మదార ప్రాజెక్టులతో జిల్లా రైతులకు ఉపయోగం లేకుండా పోతుందని, చుక్కనీరు కూడా సాగుకు అందదని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల విశ్వనాథం ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... జిల్లా రైతులు తమ భూములు, పంటలు, అటవీ, అటవీ జంతులవులు పోగొట్టుకున్న సాగునీరు అందకపోవడం బాధాకరమని అన్నారు. జిల్లాలో ఉన్న ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు ఒక్కతాటిపైకి వచ్చి జిల్లాకు సాగునీరు అందే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు. ప్రాజెక్టు హడావుడి ప్రారంభంతో జిల్లా రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లబోతుందని, జిల్లా మంత్రులు గమనించాలని కోరారు. నీళ్లు, నిధులు, నియామకాలు కొట్లాడి సాధించుకున్నాక కూడా కేసీఆర్ ప్రభుత్వం ఒక్క నీరు ఇవ్వకుండా ఈ జిల్లా



భూములను బీడు భూములుగా మార్చేందుకు కుట్ర చేశారని విమర్శించారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఈ జిల్లా రైతులకు సీతారామా ప్రాజెక్టు ద్వారా అవసరమైన సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరాటి ప్రసాద్, అడుసుమిల్లి సాయిబాబు, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, శనిగరపు శ్రీనివాసరావు, కోటి నాగేశ్వరరావు, మన్యం వెంకన్న, వనపర్ల జకరయ్య, ఇట్టిబోయిన రాజశేఖర్, బొమ్మెన సత్యనారాయణలు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి ఆలయంలో శ్రావణమాస ఉత్సవాలు

**పాల్వంచ టౌన్, ఆగస్టు 11 - ప్రభాతవార్త:** పాల్వంచ ట్టణ పరిధిలోని గాంధీనగర్ 5వ వార్డులో పెద్దపాల చెట్టు కింద వేంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో శ్రావణమాసం నెల రోజుల పాటు జరిగే పూజా కార్యక్రమాల్లో భాగంగా శ్రావణమం మొదటి ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృత అభిషేకం, శ్రీలలిత సహస్రనామం, త్రిషతి, ఖడ్గమాల, కుంకుమార్చన, మహానివేదన, తీర్థప్రసాద వితరణ జరిగాయి. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి పొంగళి బోనాలను ఎత్తుకొని వచ్చి సమ ర్పించారు. పూజారి భాస్కర్ దాస్, ఆలయ ధర్మకర్త గంగపురి నాగేశ్వర రావు, వీరభద్రం, పోలమ్మ, రోజారాణి, కేశపాక వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.






## అనుమానాస్పద స్థితిలో యువతి మృతి

*పాల్వంచ క్రైం, ఆగస్టు 11 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండలం ఉల్వనూరు గ్రామానికి చెందిన యువతి పల్లపు శిరీష (19) అనుమానాస్పద స్థితిలో మృతి చెంది. శనివారం తల్లితో కలిసి మేకల కాపరిగా వెళ్లిన శిరీష అదృశ్యమైంది. అయితే ఆదివారం వాగులో శవమై శిరీష తేలింది. వాగు దాటుతూ ప్రమాదశాత్తు నీటితో పడి మృతి చెందినట్లు స్థానికులు చెప్తున్నారు. పాల్వంచ రూరల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నారు.



## సీతారామ ప్రాజెక్ట్‌తో ఒక్క చుక్క నీరు జిల్లాకు రాదు

జిల్లా ప్రజల గోస ప్రభుత్వానికి పట్టదా!

-సిపిఐ నాయకుల నరాటి ప్రసాద్



**ములకలపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:** సీతారామ ప్రాజెక్టుతో ఒక్క చుక్క నీరు భద్రాద్రి జిల్లాకు రాదని, ఈ ప్రాజెక్టు వలన జిల్లాకు ఒరిగేది ఏమీలేదని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నరాటి ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు వలన జిల్లా రైతులకు ఏమి ఉపయోగమో చెప్పాలని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వంలో జిల్లాను స్మశానం చేసి నీళ్ళు, ప్రాజెక్ట్‌లు, ఓపెన్ కాస్ట్‌లు అని జిల్లాలో గల సారవంతమైన పంట భూములు లాక్కొని ద్రోహం చేశారన్నారు. ఆనాడు కాంగ్రెస్ పెద్దలు నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నాగార్జున సాగర్ పేరుతో ఒక్క చుక్క భద్రాద్రి జిల్లా రైతులకు ఇవ్వకుండా పాలేరు, వైరా చెరువులు నింపి ఆంధ్రా వలస ప్రాంతాలకు నీళ్ళు ఇచ్చారని అన్నారు. తెలంగాణ వచ్చాక కూడా మన పాలకులు మన్యం జిల్లా భద్రాద్రి రైతన్నలకు ఒక్కచుక్క నీరు ఇవ్వకుండా మోసం చేస్తున్నారన్నారు. ఖమ్మం జిల్లాలో గల ముగ్గురు మంత్రులు వారి ప్రాంతంపై చూపిస్తున్న ప్రేమ భద్రాద్రి జిల్లాపై ఎందుకు లేదని అన్నారు. భద్రాద్రి జిల్లా ప్రజల గోస సిఎం రేవంత్‌రెడ్డికి పట్టదా అని అన్నారు. మా భూములు, మా పంటలు, మా అడవి, అడవి జంతువులు పోగొట్టుకున్న మాకు ఈ ప్రాజెక్టు ప్రారంభంతో ఒరిగేదిఏమిటన్నారు. ఈ విషయంపై జిల్లాలో గల ఎమ్మెల్యేలు నోరు విప్పాలని కోరారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకి మద్దతు ఇవ్వాలని ఇదే క్రమంలో కెసిఆర్ చేసిన తప్పును మోసాన్ని సిఎం రేవంత్‌రెడ్డికి చేరేలా గళం విప్పుదామని పిలుపునిచ్చారు.

## సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలి

*మునగాల ప్రభాతవార్త:*

సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని కృష్ణానగర్ మాజీ సర్పంచ్ వీరంరెడ్డి లింగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని కృష్ణానగర్ ఆర్ 9 లిఫ్ట్ నీటిని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.. రైతులు నీటిని వృధా కాకుండా చూసు కోవాలన్నారు. లిఫ్ట్ నిర్వహణకు ప్రతి రైతు సహ కరించాలన్నారు. లిఫ్ట్‌లో సిబ్బందిని ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో లిఫ్ట్ ఆపరేటర్ దేవరం శ్రీనివాస్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ చరిత్ర ఏ సిరాతో ?

**కలెక్టర్-తహశీల్దార్ల అధికారాలు హైజాక్**
**రాజ్యాంగ విలువలకు నిప్పు పెట్టిన సాంకేతిక పరిజ్ఞానం**
**మాఫియా గుప్పిట్లో ధరణి పోర్టల్**
**రెవెన్యూ వ్యవస్థ అస్తవ్యస్తం**
**రూ.కోట్ల విలువైన ఏజన్సీ భూములపై దొంగ పాస్‌పుస్తకాలు**
**ఈ అవినీతికి అంతే లేదు**
**చేష్టలుడిగి చూస్తున్న పాలనాంగాలు**
**అక్రమాలకు కొమ్ముకాస్తున్న పెద్దలు**
**సమాజ సంక్షేమం ప్రశ్నార్థకం**




**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

ఆధునీకత అందే కొద్దీ మనిషనేవాడు సంపూర్ణవ్యక్తిత్వాన్ని అలవరచుకోవాలని ప్రఖ్యాత తత్వవేత్తలు చెప్పిన సూక్తులెన్నెన్నో రోజూ మనకు తారసపడుతుంటాయి. దాన్లో విస్తృతార్థముంది. కానీ ఇక్కడ జరుగుత్నుదేంటి ? అంతులేని సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈరోజు మన అరిచేతిలో పెట్టుకు తిరుగుతున్నప్పుడు.,తద్వారా సమాజానికి మేలు జరగకపోగా, అది కీడు తెచ్చిపెడుతుంటే.,ప్రత్యక్షంగా మన మనుగడకే చేటు కల్గిస్తుంటే.,దీన్ని అభివృద్ధి అందామా ? సంపూర్ణమనిషిగా బతుకుతున్నామని చంకలు గుద్దుకుందామా ? పాతరాతియుగపు రోజులే నయమనుకుందామా ? అరేరే..మన పాలనాంగాల్లో ప్రధానమైన జిల్లాకలెక్టర్.,తహశీల్దార్ వంటి వ్యవస్థల్ని ఈరోజున పనికిమాలిన ఓ "ధరణి పోర్టర్" భ్రష్టుపట్టిస్తుంటే దాన్ని అడ్డుకోవడం సంగతి దేవుడెరుగు.,కనీసం ప్రశ్నించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందా లేదా ? అందుకు కారకులైన వారిని కాలరట్టుకుని నిలబెట్టాలా వద్దా ? సమాజమంతా ఒక్కసారి ఆలోచించాలి.

**రాజ్యాంగ వ్యవస్థల్ని కాపాడుకోవాలి**

పైన చెప్పిన ఉపోద్ఘాతం విసుగు తెప్పించవచ్చు. అలా కాదు ఒక్కసారి అందరూ ఆలోచించాలి. తహశీల్దార్ ఆమోదంతో జరగాల్సిన రెవెన్యూ మ్యుటేషన్లు ఎవడో అనామకుడే ఇలా నేరుగా ఇచ్చేస్తున్నప్పుడు ఇక కలెక్టర్లు-తహశీల్దార్లెందుకు ఈ వ్యవస్థలెందుకు ?. ఏజన్సీ ప్రాంతాల్లో 1/70 సవరణ తరువాత గిరిజనేతరుల మధ్య నిషేధింపబడ్డ భూక్రయవిక్రయాలు, వారసత్వాలు, అవాంఛనీయ "మ్యుటేషన్లు" వంటి అంశాల్లో కలెక్టర్లు లేదా తహశీల్దార్ల ఆమోదం తప్పనిసరి అనేది మళ్ళీ ఇలా రూల్స్‌ని గుర్తుచేసుకోవడం ఒకరకంగా దౌర్భాగ్యమే. ఇంత పదునైన పదాన్ని ఎందుకు వాడాల్సి వచ్చిందంటే.,తహశీల్దార్ పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇవ్వాలి అనే విషయం సాధారణమే కదా. కానీ ఇప్పుడు రెవెన్యూలో అందునా ధరణి పోర్టల్‌లో సాగిన భారీ అవినీతి దరిమిలా తహశీల్దార్ అధికారాలను ప్రత్యేకంగా గుర్తుచేసుకోవాల్సిన పరిస్థితి ఎదరు కావడం మూలానే "ఇది మన దౌర్భాగ్యం" అని నొసలు చిట్లించాల్సి వచ్చింది. సరే విషయానికి వస్తే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-312 ద్వారా ఐఏఎస్,ఐపిఎస్,ఐఎఫ్ఎస్,ఐఆర్ఎస్ అధికారులు, అలానే తెలంగాణా రెవెన్యూ ఏక్ట్ 1317-ఎఫ్ ఛాప్టర్-2లో 9 అంశంగా తహశీల్దార్ల వ్యవస్థ, దానికి ఆపాదించబడ్డ అధికారాలు వగైరా మనందరికీ తెలిసిందే. తద్వారా ఆయా వ్యవస్థలకు విశేషాధికారాలు అందించబడ్డాయనేది కూడా కొత్తగా చెప్పక్కర్లేదు. కానీ ఇక్కడ జరిగిందేంటి. కొందరు ధరణి ఆపరేటర్లు ముఠా కట్టి పై పంక్తిలో ప్రస్తావించిన రాజ్యాంగ వ్యవస్థలు దేనితో పనిలేకుండా, నేరుగా పట్టాదారుపాస్‌పుస్త్తకాలు, కుల-ఆదాయ తదితర ధృవీకరణ పత్రాలు జారీ చేసేస్తున్నారంటే.,ఇక మన రాజ్యాంగమెందుకు ? దమ్మపేట,దుమ్ముగూడెం,బూర్గంపాడు ఇలా మరికొన్ని ఏజన్సీ మండలాల్లో ఏజన్సీ చట్టాలకు విరుద్ధంగా పెద్దఎత్తున పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ అయినట్లు ధృవపడని వార్తల ద్వారా తెలుస్తున్నది. ఒక్క దమ్మపేట మండలంలోనే రూ.కోట్లు చేతులు మారాయట. గడచిన ఐదేళ్ళలో ఈఒక్క మండలంలోనే ఏజన్సీలో వారసత్వాల మాటున సాగిన మ్యుటెషన్ల వివరాలు కావాలని ప్రభాతవార్త సమాచార హక్కు చట్టం కింద ఇప్పటికే దరఖాస్తు చేయడం జరిగింది. ఆర్ఓఆర్ ప్రొసీడింగ్స్‌తో సహా వివరాలు కావాలని కోరాము. అవి చేతికందితే అప్పుడు ఈ అరాచకపు పూర్తిస్వరూపం మనకు కనపడుతుంది. విచ్చలవిడిగా ఈ మండలంలో బరితెగించి నకిలీ పాస్‌పుస్తకాలు జారీ అయ్యాయి. అనేకమంది ప్రముఖుల ఉలికిపాటు చూస్తుంటే తవ్వేకొద్దీ అవినీతి ఊట ఊళ్ళకిఊళ్ళనే ముంచేసేంతగా పెల్లుబుకుతుందా అనిపిస్తున్నది.

ఈవిధంగా పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన వారు కూడా ఒకవిషయాన్ని ఎందుకు ఆలోచించడంలేదో తెలియదు. పొజిషన్లో ఉండి రికార్డు హక్కులు లేకుండా అవస్థలు పడుతున్న కర్షకులకు ఏదోరూపంలో అది నిబంధనకు విరుద్ధమైనా వెసులుబాటు దక్కాల్సిందే. అందులో మరో వాదనకు తావు లేదు. కానీ ఇలా తహశీల్దార్ల కళ్ళుకప్పి, జిల్లాకలెక్టర్ వంటి గౌరవ ప్రదమైన పీఠాన్నే గేలిచేసేలా సాగిన ఈ దొంగతనాల్లో రైతులే ఇలా భాగస్వామ్యులవడం మాత్రం బాధాకరం. ఒకరోజు కాకపోతే ఒకరోజైనా ఈ భాగోతాలు వీధినపడతాయి. ఇప్పుడదే జరిగింది. ఒక్క దమ్మపేట మండలంలోని ఏజన్సీలోనే కోటానుకోట్ల విలువైన భూములకు ఈ "సాఫ్ట్‌వేర్ హైజాక్" ద్వారానే మ్యుటేషన్ జరిగిందంటున్నారు. ఇప్పుడు గుట్టురట్టయింది. ఇలాంటి బాపతు పాస్‌పుస్తకాలన్నీ దొంగవేకదా. వీటిని చేతుల్లో పెట్టుకుని గౌరవంగా బతికే రైతు కుటుంబాలు ఏపాటి సంతోషంగా ఉండగలవు. ఉండలేవు. సాఫ్ట్‌వేర్ దొంగలకు లంచాల రూపంలో లక్షలు సమర్పించుకున్నారు. ఇప్పుడు ఈ పాస్‌పుస్తకాలు, లేదా సర్టిఫికెట్లు అన్నీ రద్దయిపోతాయి. డబ్బూపోయి శని పట్టి అప్రదిష్ట మిగులుతుంది. ఓ కీలక రెవెన్యూ అధికారి ఏమన్నారో తెలుసా ? "నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయమని కొందరు మా వద్దకు వస్తుంటే తిరస్కరిస్తున్నాం. మీరు చేయపోతే ఆగుతుందా మాకు తెలుసు ఏదారి వెదుక్కోవాలో అంటూ వెళ్ళిపోతున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. దీన్ని బట్టి ఏం అర్థమవుతున్నది. వ్యవస్థ పూర్తిగా గాడితప్పింది. కలెక్టర్లు తహశీల్దార్లు చేయాల్సిన పనులన్నీ ఈ సాఫ్ట్‌వేర్ దొంగలే సమాజానికి అందించేస్తున్నప్పుడు, మనం సమకూర్చుకున్న రాజ్యాంగానికి మనమే నిప్పుపెడుతున్నప్పుడు "ఈచరిత్రని ఏ సిరాతో రాద్దాం". జవాబుని సమాజానికే వదిలేద్దాం.

# సురక్షిత ఉత్పత్తికి కృషి చేయాలి : సీఎండీ బలరామ్

**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు11 - ప్రభాతవార్త:**

రక్షణ నియమాలను తప్పనిసరిగా పాటిస్తు సురక్షితంగా బొగ్గు ఉత్పత్తికి సమిష్టిగా కృషి చేయాలని సింగరేణి సీఎండీ బలరామ్ అన్నారు. శనివారం సాయంత్రం 11 ఏరియాల్లోని 40గనులు, వివిధ విభాగాల రక్షణ కమిటీలు, వర్క్‌మెన్ ఇన్స్పెక్టర్లు, మైన్స్ కమిటీ సభ్యులు, సేఫ్టీ సూపర్‌వైజర్లతో సీఎండీ వీడియో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎండీ మాట్లాడుతు పలు రంగాల్లో అత్యుత్తమంగా నిలుస్తున్న సంస్థ ప్రమాదాలను నివారించే విషయంలో వెనుకబాటు విచారించాల్సిన విషయమన్నారు. ప్రతి పనికి సేఫ్ ఆపరేటింగ్ ప్రొసిజర్స్ (ఎస్ఓపీ) ప్రమాణాలు ఉన్నప్పటికి పట్టించుకోకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. కార్మికుల రక్షణకు వ్యయానికి వెనుకాడకుండా సదుపాయాలను సమకూర్చుతామన్నారు. మానవ తప్పిదాలకు తావులేకుండా ప్రతి ఒక్కరు రక్షణ ప్రమాణాలు తప్పక పాటించాలన్నారు. ఆస్పత్రుల్లో మెరుగైన సేవలకు ప్రత్యేక వైద్యనిపుణులను నియమిస్తున్నామని, రామగుండం ఏరియా ఆస్పత్రిని సూపర్‌స్పెషాలిటి ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేస్తామన్నారు. సూపర్‌వైజర్లు, ఇతర ఉద్యోగుల




కొరతను తీర్చేందుకు 1800 పోస్టుల నియామకాలకు చర్యలు చేపట్టామని, వచ్చే రెండునెలల్లో ఇది పూర్తవుతుందన్నారు. దీనితో గనుల్లో సూపర్‌వైజర్ల కొరత ఉండదన్నారు.

కార్మిక వాడలను గేటెడ్ కమ్యూనిటీలుగా తీర్చిదిద్దుతామన్నారు. సింగరేణిలో ఉద్యోగ అవకాశం లభించిన వారు అంకితభావం, క్రమశిక్షణతో పనిచేసి, సంస్థ ప్రగతిలో భాగస్వాయ్యులు కావాలన్నారు. రక్షణ సూత్రాలపై మరింత అవగాహనకు ఎంవీటీసీలలో ప్రత్యేక శిక్షణను అందిస్తామని, మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఎంవీటీసీలను ఆధునీకరిస్తామన్నారు. రక్షణ మైన్స్ కమిటీ సభ్యులు మాట్లాడుతు సంస్థలోకి నూతనంగా వస్తున్న యువతకు గనిలో పనివిధానంపై ప్రత్యేక శిక్షణ అవసరమని అభిప్రాయపడ్డారు. సీనియర్ కార్మికుల ఉద్యోగ విరమణతో గనుల్లో అనుభవరాహిత్యం కనిపిస్తుందన్నారు. గనిలో పనిచేసేవారికి నాణ్యమైన బూట్లను అందించడంతో పాటు గనుల్లో ఆటోమేషన్ విధానం తీసుకురావాలన్నారు. క్షేత్రస్థాయి ఉద్యోగులతో సీఎండీ నేరుగా మాట్లాడటం పట్ల వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో డైరెక్టర్స్ ఆపరేషన్స్,పర్సనల్ ఎన్‌వీకే.శ్రీనివాస్, ఈఅండ్ఎం డి.సత్యనారాయణ, పీఅండ్‌పీ జి.వెంకటేశ్వర్‌రెడ్డి, జీఎంలు కోఆర్డినేషన్ ఎస్‌డీఎం సుభానీ, జీఎం మార్కెటింగ్ రవిప్రసాద్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పొరేట్ జీఎంలు పాల్గొన్నారు.



# భగత్‌సింగ్ విగ్రహం వద్ద బిజేపి ఘన నివాళి

**ఖమ్మం, ఆగస్టు 11, ప్రభాతవార్త:**

అభియాన్‌లో భాగంగా బిజేపి జాతీయ పార్టీ ఆదేశానుసారం ఖమ్మం ఒకటో పట్టణంలోని భగత్‌సింగ్ విగ్రహాన్ని శుభ్రపరచి పూలమాలతో బిజేపి శ్రేణులు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జి డాక్టర్ శీలం పాపారావు సహా ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి వీరవెల్లి రాజేష్ గుప్తా, జిల్లా అధికార ప్రతినిధి మర్తి వీరభద్ర ప్రసాద్, మండల అధ్యక్షులు పిల్లలమర్రి వెంకట్, ప్రధాన కార్యదర్శులు గడిల నరేష్, దీకొండ శ్యాంసుందర్, జిల్లా దళిత మోర్చా ఉపాధ్యక్షులు బండ్ల రీగన్ ప్రతాప్, ఉపాధ్యక్షులు పాలెపు రాము, ఓబిసి మోర్చా అధ్యక్షులు ఊరుకొండ ఖాదర్‌బాబా, మహిళా మోర్చా అధ్యక్షురాలు గోలి ఫణికుమారి, గోలి వెంకటేశ్వర్లు, దాసరి మధు, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ పంప్‌హౌజ్ ట్రయల్ రన్ సక్సెస్







### ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు

### సీతారామతో 6లక్షల ఎకరాలకు ప్రతీ ఏడాది సాగునీరు

### ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇదో చారిత్రాత్మక రోజు

**ములకలపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:**
సీతారామ ప్రాజెక్టుతో ప్రతీ ఏడాది ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మండలంలోని కమలాపురం, పూసుగూడెంలోని సీతారామ ప్రాజెక్ట్ పంప్‌హౌజ్‌లను స్విచ్ ఆన్‌చేసి ట్రయల్ రన్ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నేడు నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతమైందని ఈ రోజు చారిత్రాత్మకమైన రోజు అని ఇది చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. 2026 ఆగస్టు 15 నాటికి ఆయకట్టులోని ప్రతీ ఎకరానికి నీరు ఇస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాకే ఈ ప్రాజెక్టుకు 60 టిఎంసిల నీటి కేటాయింపు జరిగిందని అన్నారు. ఈ ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని అన్నారు. గోదావరి జిలాలు ఖమ్మం జిల్లాలో పారుతుంటే ఆనందంగా ఉందని అన్నారు. అదే విధంగా పంద్రాగస్టు రోజు నాడే రూ.2లక్షల రుణమాఫీ ప్రకటిస్తామన్నారు.

**రిడిజైన్ పేరుతో రూ.8వేల కోట్లు వృధా చేసిన బిఆర్ఎస్: రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి:**
గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు రీడిజైన్ పేరుతో రూ.8వేల కోట్లు వృధా చేశారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. భద్రాచలం పరిసర ప్రాంత నియోజకవర్గాల రైతులకు కూడా ఈ ప్రాజెక్టు నుండి నీళ్ళు అందించేందుకు కృషిచేస్తామన్నారు. ఈ ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు సాగునీరు అందడం వలన ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలంగా మారనుందని పొంగులేటి ఆనందం వ్యక్తం చేశారు.

**బిఆర్ఎస్ హయాంలో నత్తనడకన ప్రాజెక్టు పనులు: వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు:**
గత బిఆర్ఎస్ హయాంలో సీతారామ ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పంప్‌హౌస్ పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ కాలువలు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీతారామ మూడు పంప్‌హౌజ్‌లు ప్రారంభమవుతుండటం సంతోషకరంగా ఉందన్నారు. మంత్రి ఉత్తమ్‌కి ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జూలూరుపాడు టెన్నల్ పూర్తయితే పాలేరు వరకూ గోదావరి జలాలు పారుతాయని తుమ్మల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటెల్, ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్, ఐటిడిఎ పిఓ రాహుల్, తహశీల్దార్ పుల్లారావు, ఎంపిడిఓ మహాలక్ష్మి కాంగ్రెస్ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యంపై ప్రభుత్వ నిర్లక్ష్యం

### హై రిస్క్‌జోన్‌గా ప్రకటించినా మారని తీరు

### ప్రభుత్వ ఆస్పత్రిలో పర్మినెంట్ వైద్యులను నియమించాలి

### జిల్లాలో అధికారికంగా 300 అనధికారికంగా వెయ్యికి పైగా జ్వర పీడితులు

### పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వం పట్టించుకోవడమే జ్వరాలకు కారణం

### తక్షణం వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలి

### పారిశుద్ధ్యం మెరుగుపర్చాలి

### సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**కార్పొరేషన్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
వైద్యంపై ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తోందని, ఫలితంగానే జిల్లాలో విష జ్వరాలు విజృంబిస్తున్నాయని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. హైద్రాబాద్ తర్వాత జిల్లాలోనే అత్యధిక డెంగీ కేసులు నమోదవుతున్నా హైరిస్క్ జోన్‌గా ప్రకటించినా ప్రభుత్వం ఆ స్థాయిలో వైద్య సేవలు అందించడం లేదని మండిపడ్డారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్‌తో కలిసి ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నున్నా



నాగేశ్వరరావు మాట్లాడారు. ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 12వేల నమూనాలు సేకరిస్తే 300 మందికి డెంగ్యూ జ్వరముగా నిర్ధారణ అయిందన్నారు. కానీ అనధికారికంగా వెయ్యికి పైగా కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ఆదివాసీ గ్రామాలు, తండాలు, ఊళ్లకు ఊళ్లు జ్వరాలు బారిన పడుతున్నాయన్నారు. అనేక మంది ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స పొందుతున్నారని తెలిపారు. కూసుమంచి మండలం కేశవాపురం, రఘునాథపాలెంలోని వేపకుంట్ల, తిరుమలాయపాలెం మండలాల్లో ఊరంతా జ్వర పీడితులే ఉన్నట్లు వివరించారు.

**మందులు, సిబ్బంది కొరత...**
ప్రభుత్వ వైద్యశాలల్లో మందులు, సిబ్బంది కొరత తీవ్రంగా ఉందన్నారు. చాలా హాస్పిటల్స్‌లో కాంట్రాక్టు డాక్టర్స్‌ను నియమించడంతో పీజి, పై చదువుల నిమిత్తం దీర్ఘకాలిక సెలవులు పెట్టడం, ఉద్యోగాలకు రాజీనామా చేయడం తదితర కారణాలతో వైద్యుల కొరత ఏర్పడుతున్న నేపథ్యంలో శాశ్వత ప్రాతిపదికన డాక్టర్లను నియమించాలని కోరారు. కొన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేదన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎమ్మెల్యేగా ఉన్న మధిర నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఏరియా ఆసుపత్రి నిర్మించి రెండు నెలలు అవుతున్నా దానిని ప్రారంభించలేదన్నారు. ప్రస్తుతం ఉన్న ఆసుపత్రిలో పెచ్చులూడి పడుతున్నాయని తెలిపారు. ఈ ఆసుపత్రిలో ఆరుగురు డాక్టర్లు ఉండగా 24గంటలపాటు పనిచేయాల్సిన ఈ ఆసుపత్రిలో సాయంత్రం కాగానే డాక్టర్లు ఎవరూ ఉండటం లేదని ఆరోపించారు. స్థానిక ఇటుక బట్టీలలో పనిచేసే ఆదివాసీ మహిళ మొన్న ఈ ఆసుపత్రికి వస్తే నర్సే కాన్పు చేసినట్లు చెప్పారు. అరుగురు డాక్టర్లు ఉంటే నర్సు వైద్యం చేయించాల్సి వచ్చిందంటే వైద్య ఆరోగ్యశాఖ నుంచి పర్యవేక్షణ లోపమే కారణమని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలల్లో సౌకర్యాల లేమితో జ్వరానికి ప్రైవేటుగా వైద్యం చేయించుకుంటే రూ.20వేల నుంచి రూ.లక్షలు ఖర్చు చేయాల్సి వస్తుందన్నారు. హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించి ఊరూరా వైద్య శిబిరాలు నిర్వహించాలని నున్నానాగేశ్వరరావు కోరారు. అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి మందుల కొరత లేకుండా చూడాలన్నారు. గ్రామ పంచాయితి సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని తక్షణం వాటిని విడుదల చేయాలని కోరారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## తల్లంపాడులో ఉచిత వైద్యశిబిరం

### ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి

**ఖమ్మంరూరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**
తల్లంపాడు కాంగ్రెస్ గ్రామ కమిటీ, బిగ్ టీవి, శ్రీ రక్ష హాస్పిటల్ ఆద్వర్యంలో ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం శ్రీరక్ష హాస్పిటల్ వైద్యబృందం స్థానికులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దయాకర్‌రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాదుల కాలం కావడంతో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇప్పటికే వైద్యశాఖ అధికారులను అప్రమత్తం చేశారని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జ్వరం,ఇతర అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు సమీప ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ గ్రామ అద్యక్షులు కుమ్మరి అంబేద్కర్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివారెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం పెద్దతండాలో టెంపుల్ సిటీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాదచారులు సేద తీరేందు బల్లాలను ఏర్పాటు చేయగా ఆ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రామ సహాయం నరేష్‌రెడ్డి, రామ్మూర్తినాయక్, హరి తదితరులు పాల్గొన్నారు.

## బోనమెత్తిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి

**కార్పొరేటర్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**



46వ డివిజన్‌లో రజక కుటుంబాల ఆధ్వర్యంలో నిర్వహించిన ముత్యాలమ్మ బోనాలు పండుగ వేడుకల్లో ఆదివారం కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా నిర్వహించే విధంగా శ్రావణ మాసం మొదటి ఆదివారం రజక కుటుంబాల ఆధ్వర్యంలో ముత్యాలమ్మ బోనాలు వేడుకలు ఘనంగా నిర్వహించడం సంతోషదాయకమని తెలిపారు. వారితో పాటు కార్యక్రమంలో పాల్గొని బోనమెత్తి పూజలు చేశారు. అనంతరం మొక్కలు చెల్లించారు. రజక కుటుంబాల చలువ వలన ప్రజలందరూ సంతోషంగా ఉంటారని, ముత్యాలమ్మ తల్లి దయతో అంటువ్యాదులు ప్రబలకుండా అందరూ ఆయురోగ్యాలతో వర్ధిల్లాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పగిళ్ల బుచ్చిబాబు, సీతారాములు, తంగేళ్ల శ్రీను, జల్లేపల్లి సులోచన తదితరులు పాల్గొన్నారు.




# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 11 :*
మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదివారం అశ్వపల్లి, పినపాక, కరకగూడెం, బూర్గంపాడు మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమారు రూ.7,75,000 విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, కరకగూడెం మండల అధ్యక్షులు



ఎస్కే. సయ్యద్‌ఇక్బాల్‌హుస్సేన్, శివసైదులు, వెంకన్న, కూచిపూడి బాబు, రహీంపాష, బల్లెం సురేష్, సామా శ్రీనివాసరెడ్డి, పాతూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేటర్ల ష్లేడేలు తగ్గిస్తున్న అధికారులు

**- మణుగూరు ఏరియా టీబీజీకేఎస్**

**బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 11 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని ఆపరేటర్లకు ష్లేడేలు తగ్గిస్తూ అన్యాయం చేస్తున్నారని ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన ఆదివారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. స్వప్రయోజనాలకు కొందరు అధికారులు పెద్దపేట వేస్తూ కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారన్నారు. ఏరియా అధికారుల వల్లనే ఆదివారం మొదటి, రెండవ షిఫ్టుల్లో ఆపరేటర్లు విధులను బహిష్కరించడం జరిగిందన్నారు. ఆపరేటర్లను విస్మరిస్తే సంస్థ అభ్యున్నతికే పెనుప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. కొత్తగా ఏర్పాటుచేసిన పీకేఓసీ-2 సైట్ ఆఫీసులో సౌకర్యాలే లేవని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో పవన్‌కుమార్, రామాచారి, ఇజ్రాయిల్, నాగేశ్వరరావు, మస్తాన్, రాజ్‌కుమార్, ముఖేష్, శ్రీనివాస్, రమేష్, వినయ్‌కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆటోనగర్ ఏర్పాటుచేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు మోటార్ మెకానిక్‌లు వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 11 :*



మండల కేంద్రంలో ఆటోనగర్ ఏర్పాటుచేయాలని కోరుతూ మణుగూరు పట్టణ మోటార్‌మెకానిక్‌ల యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. ఆటోనగర్ ఏర్పాటు కోసం కృషిచేస్తానని హామీనిచ్చారు.

## ఘనంగా బోనాల పండుగ

*అశ్వాపురం,ఆగస్టు10,ప్రభాతవార్త.*
మండలంలోని మొండికుంట మల్లెలమడుగు రామచంద్రాపురం ఆనందాపురం మిట్టగూడెం జగ్గారం గ్రామాలలో మహిళలు ఆదివారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామదేవతలైన బొడ్రాయి ముత్యాలమ్మకు మొక్కులు చెల్లించుకొని బోనాలు సమర్పించారు.గ్రామాలు పాడిపంటలతో తులతూగాలని ప్రజలు కుటుంబసభ్యులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ వేడుకలలో మహిళలు చిన్నారులు గ్రామస్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



## సింగరేణి మాజీ కార్మికులకు వెంటనే రివైజ్డ్ పెన్షన్ ఇవ్వాలి

**- మణుగూరు ఏరియా సీఐటీయూ**

**బ్రాంచి కార్యదర్శి వి.వెంకటరత్నం**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 11 :*



సింగరేణి సంస్థలో పనిచేసిన మాజీ కార్మికులకు రివైజ్డ్ పెన్షన్‌ను వెంటనే ఇవ్వాలని మణుగూరు ఏరియా సీఐటీయూ బ్రాంచి కార్యదర్శి వి.వెంకటరత్నం అన్నారు. ఆయన ఆదివారం స్థానిక శ్రామికభవన్ సీఐటీయూ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియాలో పదవీవిరమణ పొందిన కార్మికులకు 11వ వేతన సవరణ పెన్షన్‌ను ఇవ్వాలని అన్నారు. ఇప్పటివరకు రిటైర్డ్ కార్మికులు 10వ వేతన ఒప్పందం జీతం ప్రకారమే పెన్షన్‌ను తీసుకుంటున్నారని, వారికి 11వ వేతన ఒప్పందం ప్రకారం పెరిగిన జీతాలతో లెక్కకట్టి పెన్షన్‌ను రివైజ్‌చేసి ఇవ్వాలని కోరారు. టీవీఎంవీ ప్రసాద్, లక్ష్మణరావు, రామ్మూర్తి, ఈశ్వరరావు, విల్సన్‌రాజు, ప్రభాకర్‌రావు, భిక్షపతి, రాజ్‌కుమార్, బుచ్చిరెడ్డి, శ్రీకాంత్, కల్లోజుల శ్రీను, సుమన్ పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

*భూపాలపల్లి, ఆగస్టు11, ప్రభాతవార్త*
బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు బీజేపీ, బీజేవైఎం, వివిధ మోర్చాల ఆధ్వర్యంలో ఆదివారం భూపాలపల్లి పట్టణంలో హర్‌ఘర్ తిరంగ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంకు జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్‌రెడ్డి హాజరు కాగా కార్యకర్తలు పట్టణంలో బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు బట్టు రవి, సామల మధుసూదన్‌రెడ్డి, దొంగల రాజేందర్, రఘునాథ్‌రెడ్డి, కోరే సుధాకర్, మనోహర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, లింగారెడ్డి, గాలిఫ్ రాజు, మునిందర్, రాకేష్‌రెడ్డి, శంకర్, కుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15న ప్రతి పోలింగ్‌బూత్‌లో జాతీయజెండాను ఎగురవేయాలి

*అశ్వాపురం,ఆగస్టు10,ప్రభాతవార్త.*



ఆగస్టు 15న మండలంలోని ప్రతి పోలింగ్‌బూత్‌లో జాతీయజెండాను ఎగురవేయాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్రనాయకులు ముస్కు శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం మొండికుంటలో పార్టీ మండల అధ్యక్షుడు కల్లూరి రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ జాతీయ కమిటి పిలుపుమేరకు 15న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి బూత్‌లో జాతీయ జెండాను ఎగురవేయాలని అన్నారు. సీతారామప్రాజెక్టు ద్వారా తుమ్మలచెరువుకు నీరు అందించాలని,మండలంలోని 24గ్రామ పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్యశిబిరాలు నిర్వహించాలని తీర్మానం చేశారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాములు ఐలయ్య సున్నం సారయ్య కోలా భాస్కర్ కొల్లు లింగారెడ్డి గోసుల రాములు సోమా కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## వివాదంలో చిక్కుకున్న పోచమ్మ గుడి

*భూపాలపల్లి, ఆగస్టు11, ప్రభాతవార్త*
భూపాలపల్లి పట్టణంలోని మెయిన్ రోడ్డులో గల పోచమ్మ గుడి ఆలయం విషయంలో దాదాపు ఆరు మాసాల నుండి వివాదం నెలకొంది. గత 15 సంవత్సరాలుగా గుడి వద్ద సేవలను అందిస్తున్న సాంబలక్ష్మి తన జీవనం సాగిస్తున్నది. గత ఆరు మాసాలుగా కొంత మంది కుట్ర పూరితంగా సేవలకు ఇబ్బందులకు గురిచేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ ఆదివారం పోచమ్మ గుడి వద్ద నిరసన వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా సేవలను అందిస్తున్న నాకు న్యాయం చేయాలని సాంబలక్ష్మి కోరుతున్నారు.

# మణుగూరు రైల్వేస్టేషన్ రోడ్డుకు వీధిలైట్లు ఏర్పాటుచేయాలి

**- సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 11 :*
మణుగూరు రైల్వేస్టేషన్‌కు వెళ్లే రోడ్డు మార్గంలో వీధిలైట్లు ఏర్పాటుచేయాలని కోరుతూ సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా ఏజీఎం(ఈఅండ్ఎం) శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేసినట్లు ఆదివారం తెలిపారు. కూనవరం రైల్వేగేటు నుంచి మణుగూరు రైల్వేస్టేషన్ వరకు ఎక్కడా వీధిలైట్లు లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, న్యాపద్మగూడెం, రాయన్నపేట గ్రామాల ప్రజలు కూడా రాత్రి వేళల్లో వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే అనేకమార్లు మణుగూరు ఏరియా అధికారులకు



వినతిపత్రాలు సమర్పించడం జరిగిందని, సింగరేణి యాజమాన్యం వెంటనే రైల్వేస్టేషన్ రోడ్డు మార్గంలో వీధిలైట్లు ఏర్పాటుచేయాలని ఆయన కోరారు.

**- మణుగూరు మున్సిపాలిటీలో...**

మణుగూరు మున్సిపాలిటీలోని శేషగిరినగర్‌లో వీధిలైట్లు ఏర్పాటుచేయాలని సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. పట్టణంలోని శేషగిరినగర్ ప్రజలు రాత్రిపూట రోడ్డుపైకి రావాలంటే భయపడుతున్నారని, ఎక్కడా కూడా వీధిలైట్లు వెలగడంలేదన్నారు. వృద్ధులు, పిల్లలు చిమ్మచీకట్లో ఇబ్బందులు పడుతున్నారని, మున్సిపల్ కమిషనర్‌కు ఎన్నోమార్లు ఫిర్యాదుచేసిన పట్టించుకోవడం లేదన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాలను కూడా ఎలక్ట్రీషియన్ లెక్కచేయడం లేదన్నారు. ప్రజలు ఇచ్చిన వినతిపత్రాలు కూడా పక్కన పడేశారని, నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని ఆయన తెలిపారు.

# 53 కేజీల గంజాయి పట్టివేత



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందులో వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో అనుమానాస్పదంగా వస్తున్న వాహనాన్ని నిలిపి తనిఖీ చేయగా అందులో నిషేధిత 53 కేజీల గంజాయిని పట్టుకున్నట్లు ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను తెలిపారు. ఆదివారం స్థాని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ మేరకు వివరానలు వెల్లడించారు. ఇల్లెందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంతంలో ఎస్సై సూర్య తన సిబ్బందితో వాహనాలను తనిఖీ చేస్తున్న క్రమంలో ఓ తెల్లని కారులు అనుమానాస్పదంగా వస్తున్న విషయాన్ని గమనించి వెంటనే నిలిపివేశారు. ఈ క్రమంలోనే అందులో నుంచి ఓ వ్యక్తి వెంటనే కారు దిగి పరారయ్యారు. మిగిలిన నలుగురిని అదుపులోకి తీసుకుని విచారించగా కారులోగల గంజాయిని ఒడిస్సాకు చెందిన బెడబ్యాస్ నాయక్ వద్ద కొనుగోలు చేసి ఉత్తరాఖాండ్‌కు భద్రాచలం, కొత్తగూడెం మీదుగా ఉత్తరాఖాండ్‌లో ఉన్న దీపక్ మరియు విశాల్‌కు చేరవుస్తున్నట్లు విచారణలో వెల్లడించినట్లు తెలిపారు. పట్టుబడ్డ గంజాయి విలువ 13,25,000 విలువ చేసే 53 కేజీల గంజాయిగా గుర్తించనట్లు తెలిపారు. ఈ మేరకు పంచనామా నిర్వహించి వెంటనే పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. ఇందులో నలుగురిని అరెస్టు చేయగా మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న వ్యక్తులను త్వరలోనే పట్టుకుంటామన్నారు. ఈ సమావేశంలో సీఐ బత్తుల సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

**నిషేధిత గుట్కా పట్టివేత..**

ఇల్లెందు పట్టణంలోని బస్టాండ్‌లో కార్గో ద్వారా వచ్చిన సంచులలో తనిఖీ చేపట్టగా నిషేధిత గుట్కా ప్యాకెట్లు పట్టుబడ్డట్లు ఇల్లెందు సిఐ. బత్తుల సత్యనారాయణ తెలిపార. ఈ మేరకు ఆదివారం సాయంత్రం ఆయన ఓ ప్రకటనలో పేర్కొంటూ ఎం గోల్డ్ టొబోకో ఆర్ఎమ్డీ పాన్ మసాలా 160 బాక్సులు ఉన్నాయన్నారు. వీటి విలువ సుమారు రూ. 96,000 ఉంటాయని తెలిపారు. ఈ సరుకు గురించి విచారణ చేయగా పట్టణంలోని ఆమ్‌బజార్‌కు చెందిన చోటేలాల్‌దిగా తెలిసిందని కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.




## ఘనంగా పోచమ్మ బోనాలు

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



పట్టణంలోని 2వ వార్డు ఇల్లెందులపాడులో ఘనంగా పోచమ్మ బోనాల పర్వదినాన్ని ప్రజలు నిర్వహించారు. ప్రతి ఇంటి నుంచి మహిళలు బోనాలతో వార్డులోని ఆలయానికి భక్తి శ్రద్ధలతో బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా బోనాలతో ఎంతో భక్తి పారవార్యంతో భుక్తులు తమ మొక్కును తీర్చుకున్నారు. బోనాల సందడితో ఆ ప్రాంతమంతా భక్తిపారవశ్యంతో మార్మోగిపోయింది. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి బోనాల వేడుకల్లో పాల్గొని అమ్మవారికి బోనాలను సమర్మించి ప్రజలంతా సుఖసంతోషాలతో పరిఢవిల్లాలని వేడుకున్నట్లు తెలిపారు. ప్రతి శ్రావణమాసంలో శ్రావణ మాస పోచమ్మ బోనాలను ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రజలు జరుపుకుంటారని అమ్మవారి ఆశీర్వాదంతోనే అందరం సుఖసంతోషాలతో గడుపుతున్నట్లు పేర్కొన్నారు.

## మృతుడి కుటుంబానికి పెద్ది పరామర్శ

నల్లబెల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త

మండలంలోని రుద్రగూడెం బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు అబ్బు జైపాల్‌రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిపి డా.బానోతు సారంగపాణిలు ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీ, మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగచారి, క్లస్టర్ ఇంచార్జి మామిల్లా మోహన్‌రెడ్డితోపాటు పార్టీ నాయకులు, నూటెంకి సూరయ్య, మాజీ సర్పంచ్ మల్లాది సాంబరెడ్డి, ఊరటి అమరేందర్, ఘౌటిరెడ్డి రాజిరెడ్డి, రామచంద్రారెడ్డి, వినోద్, వినయ్, సదానందం, మహేష్‌రెడ్డి తోట మొగిళి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సొసైటిలో విచారణ

నల్లబెల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త

గత కొంత కాలంగా నల్లబెల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జరిగిన అవక తవకలపై బాధిత రైతుల ఫిర్యాదు మేరకు ఉన్నతా ధికారుల ఆదేశానుసారం కార్యాలయంలో విచారణ చేపట్టినట్లు నర్సంపేట గ్రామీణ సిఐ రాజగోపాల్ పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆదివారం సహకార సంఘం కార్యాలయంలో విచారణ చేపట్టడంతో పాటు రికార్డులను పరిశీలించి రైతులకు సంబందించిన సమస్యలను అడిగి తెలుసుకున్నట్లు గ్రామీణ సిఐ పేర్కొన్నారు. విచారణలో జరిగిన పరిణామాలను సంబంధిత ఉన్నతాధికారులకు, పోలీస్ ఉన్నతాధికారులకు తెలియపరుస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ విచారణ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ ప్రశాంత్‌బాబు, ఖానాపురం ఎస్ఐ సిహెచ్ రఘుపతి, దుగ్గొండి ఎస్ఐ ఎస్.వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్య బాదితులకు పరామర్శ

చెన్నారావుపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త



జ్వరం తో బాధపడుతున్న ఇద్దరు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీ మండల నాయకులు ఆదివారం పరామర్శిం చారు. మండలంలోని బోడ మాణిక్యంతండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు భూక్య మోహన్‌నాయక్, నర్సు నాయక్, వీరు ఇద్దరు డెంగీ జ్వరంతో బాదపడుతూ ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, వీరిని పరామర్శించారు. వీరి ఆరోగ్య పరిస్థితిని అడిగి మెరుగైన చికిత్స అందించాలని డాక్టర్‌ని కోరారు. వీరిన పరామర్శించిన వారిలో మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్, యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, 16చింతలగ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బానోతు రమేష్‌నాయక్, బాలు నాయక్, బాషాబోయిన రమేష్, దస్రునాయక్, సంతోష్ పాల్గొన్నారు.

## బొజ్జ తారకం 8వ వర్ధంతి మహాసభను జయప్రదం చేయండి

నర్సంపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త



సెప్టెంబర్ 16 నుండి 30వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ప్రజా హక్కుల ఉద్యమకారుడు హైకోర్టు సీనియర్ న్యాయవాది అమరుడైన బొజ్జతారకం 8వ వర్ధంతి మహాసభను జయప్రదం చేయాలని ఆర్‌పిఐ(బి) రాష్ట్ర అద్యక్షుడు జన్ను సాంబయ్య, ప్రధాన కార్యదర్శి అంకేశ్వరపు రమేష్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం నర్సంపేట ఆచార్య డిగ్రీ కళాశాలలో అందుకు సంబందించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఉమ్మడి జల్లా ప్రధాన కార్యదర్శి గునిగంటి రమేషన, జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల రవి, జిల్లా కార్యదర్శి తారల, శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి. షాహిదాబేగం, గుగులోతు సోనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుదర్శన నారహింహ యాగము



నర్సంపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త

స్థానిక భూనీలా సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానము నర్సంపేట శ్రావనమాస ఉత్సవాల్లో భాగంగా ఉదయం 10గంటల స్వాతి నక్షత్ర ప్రయుక్త సుదర్శన నరసింహ యాగము కన్నుల పండుగగా మహా వైభవోపేతముగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, కమిటీ సభ్యులు వేంశెట్టి శ్రీనివాస్, దుబ్బా రమేష్, సుధాకర్, భక్తులు, శ్రీవైష్ణవ మహిళ ఐక్యవేదిక వరంగల్ బృందం వారిచే విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం నరసింహ యాగంలో పాల్గొన్నారు.

## దండోరా అమరవీరుల త్యాగం వృదా కానివ్వం

**-ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు జన్ను రవి మాదిగ**

చెన్నారావుపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త

మాదిగ అమరవీరుల త్యాగం వృదా కానివ్వమని ఎమ్మార్పిఎస్ ఉద్యమ వరంగల్ జిల్లా నాయకులు మండలంలోని పాతముగ్ధంపురం గ్రామానికి చెందిన జన్ను రవి మాదిగ అన్నారు. ఆగస్టు 9న డిల్లీలో అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన మాదిగ అమరవీరుల కృతజ్ఞత సభకు హాజరై మాట్లాడుతూ ఏ,బి,సి,డి వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మాదిగ అమరవీరులకు అంకితం అని గుర్తు చేస్తూ మాదిగ అమరవీరులకు కృతజ్ఞతలు తెలిపారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటల ఫలితమే నేడు సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై మాదిగలు ఆనందం వ్యక్తం చేయడం హర్షనీయమన్నారు. వర్గీకరణకు సహకరించిన వివిధ రాజకీయ పార్టీ కేంద్ర రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పిఎస్ నర్సంపేట డివిజన్ నాయకులు ఆకులపల్లి ఉప్పయ్య, ప్రేమ్‌కుమార్, సాగర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణ మాన శ్రీవైష్ణవి మహిళా మనుల తాంబూల ఉత్సవాలు

నర్సంపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త

ఆదివారం స్థానిక భూనీల సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రావణమాసోత్సవాలలో భాగంగా శ్రీవైష్ణవ మహిళా విభాగం వరంగల్ శాఖ మహిళలు తొలుత సుదర్శన యాగంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చక స్వామి శ్రీవిద్య, రామానుజాచార్య వేడుకలను వచ్చిన మహిళలకు పసుపు, కుంకుమ, వాయినం, తాంబూలాలు 35మంది మహిళా వైష్ణవులకు ఒకరినొకరు సౌభాగ్యము కోసమై పూజదికాలు నుదుటి కుంకుమ బొట్టు పెట్టుకొని ఆనందోత్సవాలతో చేసుకున్నారు.

## భక్తి శ్రద్ధలతో పోచమ్మ బోనాల వేడుకలు

చెన్నారావుపేట, ఆగస్టు 11, ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఆదివారం భక్తి శ్రద్ధలతో పోచమ్మ బోనాల వేడుకలు జరిగాయి. శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని గ్రామంలో ఇంటింటా బోనాలు సందడి నెలకొంది. మహిళలు బోనాలతో సమీపంలోని పోచమ్మ ఆలయాల వద్దకు తరలివెళ్లారు. డప్పుల చప్పులు నృత్యాలతో గుడి దగ్గరికి వెళ్లి బోనాలు సమర్పించారు. పాడి పంటలు పిల్లా పాపలతో చల్లగా ఉండాలని పోచమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాల్లో సైతం పోచమ్మ తల్లి బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి.

# జర్నలిస్టుల సంక్షేమానికి రూ. 5 లక్షలు చేయూత

## మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే దంపతులు

**సత్తుపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త:**

సత్తుపల్లి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సంక్షేమానికి ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు ఆదివారం ఎమ్మెల్యే డా. రాఘమయి జన్మదిన వేడుకల సందర్భంగా రూ. 5 లక్షల రూపాయలు జర్నలిస్టులకు చెక్ రూపేనా అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఆదివారం ఎమ్మెల్యే డా. రాఘమయి పుట్టిన రోజు వేడుకలు జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ దంపతులు జర్నలిస్టుల్లో ఎంతో మంది నిరుపేద కుటుంబాలు వారు ఉన్నారని, వారి కుటుంబాల సంక్షే మం కోసం మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి తన కొచ్చే నెల వారి జీతం నుండి నా జన్మదినం సందర్భంగా వారికి రూ. 5 లక్షల చెక్కును అందించి వారి యొక్క దయనీయత్వాన్ని చాటుకున్నారు. ఎన్ని కల ముందు జర్నలిస్టుల సంక్షేమం కోసం తాము గెలిచిన తరువాత రూ. 25 లక్షలు నిధులు ఇప్పిస్తామని ఆ నాడు వాగ్దానం చేశారు. ఆ మాట ప్రకారం నేడు తొలి విడతగా రూ. 5 లక్షల చెక్‌ను జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే డా.. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లయింది.




జర్నలిస్టుల సంక్షేమం కోసం ఆడిన మాట తప్పకుండా రూ. 5 లక్షల నిధులు తొలి విడుతగా చెక్కు రూపంలో ఆదివారం ఇచ్చినటువంటి డా. మట్టా రాఘమయి దయానంద్ దంపతులకు సత్తుపల్లి ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే (ఐజేయు) అనుబంధ ప్రింట్ అండ్ ఎ లక్ట్రానిక్ మీడియా సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా డ్యాన్స్ అసోసియేషన్ వారికి ఎమ్మెల్యే డా మట్టా రాఘమయ దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ రూ. 2 లక్షల చెక్కును కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. సత్తుపల్లిలో ఎంతో మంది పేద కుంటుంబాల కళాకారులు ఉన్నారని, వారి కుటుంబ సంక్షేమం కోసం తన నెల వారి జీతం నుండి అందిస్తున్నామని ఎమ్మెల్యే దంపతులు తెలిపారు.

# పడకేసిన పారిశుద్ధ్యం..

### - విజృంభిస్తున్న చికెన్ గున్యా, డెంగ్యూ..
### - విపరీతమైన కీళ్ళ నొప్పులతో బాధపడుతున్న రోగులు

**పెనుబల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త**



గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేయడంతో జ్వరాలు విజృంభి స్తున్నాయి. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోనూ దాదాపు మండల కేంద్రంలోను లెక్కలేనన్ని జ్వరాల కేసులు ఉన్నాయి. అధి కారికంగా మాత్రం ప్రభుత్వ ఆసు పత్రులలో పరీక్షలు నిర్వహించుకుని పరీక్షల్లో జ్వరాలు తక్కువ కేసులు నమోదైనప్పటికీ ఎక్కువ మంది ప్రజలు ప్రైవేట్ వైద్యశాలలకు వెళ్ళడం, అక్కడ డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, టైఫాయిడ్ కేసులు కోకొల్లలు. ప్రతి గ్రామంలోనూ కనీసం వందలో 20 మంది వరకు జ్వరాల బారిన పడి విపరీతమైన కీళ్ళ నొప్పులతో బాధపడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్యం పొందుతూ లక్షల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. ఎడతెరపి లేకుండా గత రెండు నెలలుగా కురుస్తున్న వర్షాలకు తోడు గ్రామ పంచాయితీల్లో ప్రత్యేకాధికారుల పాలనలో పారిశుద్ధ్యం లోపించడంతో జ్వరాల కేసులు రోజు రోజుకు పెరుగుతూ ఉన్నాయి. లోతట్టు ప్రాంతాల్లో ప్రతి గ్రామంలోనూ నీరు నిల్వ ఉండి దోమలు పెరిగి, దోమల వ్యాప్తి ద్వారా జ్వరాల బారిన పడుతున్నారు. మండలంలో ఉన్న పెనుబల్లి ఏరియా వైద్యశాల నందు ఇప్పటికే రోగులతో కిటకిటలాడుతుండగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనూ రోగులు క్యూ కడుతున్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలను జ్వరాల బారి నుండి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం

**కల్లూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త**

కల్లూరులోని విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలలో ఓపెన్ టెన్త్, ఇంటర్‌లను ఒకే సంవత్సరంలో పూర్తి చేసేందుకు ఆశక్తి గలవారు, చదువు మధ్యలో ఆపేసి రెగ్యులర్‌గా పాఠశాలకు వెళ్ళలేని వారి కోసం సార్వత్రిక విద్యా విధానం ద్వారా చదువుకునే అవకాశాన్ని తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ కలిగిస్తుందని, అడ్మిషన్లు ప్రారంభమైనట్లు పాఠశాల కో-ఆర్డినేటర్ ఇస్మాయిల్ ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కారణాల వలన టెన్త్, ఇంటర్మీడియెట్ చదువు ఆపేసిన వారు మళ్ళీ చదువుకునేందుకు అడ్మిషన్ పొందవచ్చన్నారు. పదవ తరగతి చదువుకునే వారు బర్త్, టిసి, కులం, ఆధార్ సర్టిఫికేట్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఇంటర్ చదువుకునే వారు పదో తరగతి మార్కులు జాబితా, కులం, ఆధార్, సర్టిఫికేట్లు, పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో విజ్ఞాన్ విద్యానికేతన్ పాఠశాలకు హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాలకు 99858 35115ను సంప్రదించాలని కోరారు.

## ద్విచక్రవాహనం- ట్రాక్టర్ ఢీ

### ఒకరు మృతి

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని వినాయకపురం పెట్రోల్ బంక్ వద్ద ఎదురెదురుగా ట్రాక్టర్, ద్విచక్రవాహనాలు ఢీ కొన్న ఘటనలో ఒకరు మరణించడం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కుక్కునూరు మండలం రాయిగొమ్ము గ్రామానికి చెందిన ఘంటసాల శ్రీనివాస్ వినాయక పురం ముత్యాలమ్మ గుడి వద్ద వంటచేయడానికి వెళ్ళాడు. తిరిగి స్వగ్రామం రాయిగొమ్ము వెళ్తున్న క్రమంలో వినాయకపురం సమీప పెట్రోల్ బంక్ వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌లు పరస్పరం అదుపుతప్పి ఢీ కొనడం జరిగింది. దీంతో ద్విచక్రవాహనంపై నుండి ట్రాక్టర వెళ్ళగా శ్రీనివాస్ అక్కడికక్కడే మరణించాడు. బైక్‌పై ఉన్న మరో వ్యక్తి చింతా రమణమూర్తికి గాయాలు కాగా హుటాహుటీన ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీస్‌లు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు.

## కన్నుల పండువగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### - 14 ఏళ్ల తర్వాత కలుసుకున్న స్వాతిస్కూల్ విద్యార్థులు
### - గురువులకు ఘన సత్కారం

**పాల్వంచ టౌన్, ఆగస్టు 11 - ప్రభాతవార్త:**

పాల్వంచ పట్టణంలోని స్వాతిస్కూల్‌లో 2009-10 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆ పాఠశాలలో ఆదివారం కన్నుల పండువగా జరిగింది. ఎక్కడెక్కడో వివిధ హోదాల్లో స్థిరపడిన వారంతా ఒకచోట చేరి గత అనుభవాలు నెమరువేసుకున్నారు. 14 సంవత్సరాల తర్వాత కలుసుకున్న వారంతా ఒకరికొకరు పలకరించుకొని వారి జీవన స్థితిగతులు పంచుకొని రోజంతా ఆటపాటలతో ఎంతో సంతోషంగా గడిపారు. అనంతరం స్వాతి స్కూల్ వ్యవస్థాపకులు మల్లెల రవిచంద్ర, మల్లెల స్వప్నకుమారి, గురువులు ఇందిర, రాధిక, ప్రసన్నకుమారి, అంజనీకుమార్, సర్వేశ్వరరావు, భవాని, విజయలక్ష్మీలను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించి వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సయ్యద్ సుమన్, సాయిరాం, వెంకటేష్, జ్యోత్స్న, లాల్‌సింగ్, భవాని, హిమజ, సతీష్, ప్రేమ శైలజ, శ్రీనివాస్, డి.ప్రశాంత్, పి.ప్రశాంత్, టి.నాగశివప్రసాద్, దుర్గాప్రసాద్, రామకృష్ణ, భార్గవ్, రవితేజ, రాకేష్‌లు పాల్గొన్నారు.






## అమ్మవార్ల ఆలయాల్లో భక్తుల కోలాహలం

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 11 ప్రభాతవార్త:**



మండలంలోని పలు అమ్మవార్ల దేవాలయాలలో భక్తులతో సందడి నెలకొంది. మండల పరిధిలోని వినాయకపురం సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ చిలకల గండి ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో ఉదయం నుండి అనేక మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులు చెల్లించుకొని పూజలు చేశారు. పలు ప్రాంతాల నుండి భక్తులు వచ్చి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అదే విధంగా వేదాంతపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న అమ్మవారం ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. వీటితో పాటు మండల సరిహద్దు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న శ్రీ గుబ్బలమంగమ్మ తల్లి దేవాలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. మండలంతో పాటు కుక్కునూరు, వేలేరుపాడు, దమ్మపేట, జంగారెడ్డిగూడెం, విజయవాడ, ఏలూరు తదితర ప్రాంతాల నుండి భక్తులు పలు వాహనాల్లో వచ్చి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. భక్తుల రాకతో అటవీ ప్రాంతం కిక్కిరిసిపోయింది. అమ్మ వారికి పూజలు చేసి మొక్కబడులు చెల్లించుకున్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త:**

సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాఘమయి దయానంద్ పుట్టిన రోజు సందర్భంగా సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ పార్కు ఎదురుగా వేంచేసి యున్న శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామివారి ఆలయంలో ఆదివార ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ బాధ్యులు పూర్ణకుంభంతో సాధరంగా ఆహ్వానించి ఎమ్మెల్యే దంపతులచే ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారస్తులు ఇండియన్ గ్యాస్ డీలర్ వందనపు సత్యనారాయణ, ప్రముఖ వ్యాపారస్తులు చింతలపాటి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ తోట సుజలారాణి తదితరుల పాల్గొన్నారు.

**వికలాంగులకు సైకిళ్లు పంపిణీ :**

ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ పుట్టిన రోజు సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, ఆశా స్వచ్ఛంద సంస్థ పిలుపు మేరకు సత్తుపల్లి పట్టణంలోని ఆరుగురు దివ్యాగులకు ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయ దయానంద్, డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేతుల మీదుగా ట్రైసైకిల్స్‌ను అందించి వికలాంగులను ఆదుకున్నారు. అదే విధంగా మున్సిపల్ కార్యాలయంలోని మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ మొక్కలు నాటారు.



# సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణంతో తీరనున్న చిరకాల వాంఛ







**వైరా, ఆగస్ట్11,ప్రభాతవార్త:** వైరాలో ఆగస్ట్15న జరిగే వ్యవసాయ రైతు సదస్సు బహిరంగ సభా వేదిక ఏర్పాట్లను భారీ నీటిపారుదలశాఖమంత్రి ఉత్తవ్‌కుమార్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల, రైతుల సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణంతో చిరకాల వాంఛ తీరుతుందని అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలు సాగర్ ఆయకట్టుకు చేరనున్నాయని అన్నారు. అప్పటి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్‌సాగర్ ప్రాజెక్ట్ రూపొందించబడిందని, గత ప్రభుత్వం అప్పటి రూ.2400కోట్ల ప్రాజెక్ట్‌కు రూ.18వేల కోట్లుగా మార్చి ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేకపోయిందని అన్నారు. రిగేషన్ పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం విధ్వంసం చేసిందన్నారు. ప్రజల టాక్‌నసతో కట్టిన ప్రాజెక్టులో నిధుల దుర్వినియోగం చేసిందన్నారు. సీతారామ ప్రాజెక్ట్‌కు రాజీవ్‌కెనాల్ అనే నామకరణం చేయనున్నామని, రాబోయే రెండేళ్లలో గత ప్రభుత్వం రీడిజైన్‌పేరుతో గీతలు గీసిందన్నారు. రాబోయే రెండేళ్లలో ఎన్ని అడ్డంకులు వచ్చిన ప్రాజెక్టు పూర్తి చేస్తున్నామని అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం తలాతోక తెలియకుండా కుక్క గోతులు చేసిందన్నారు. రూ.8వేలు కోట్లు ఖర్చు పెట్టి ప్రాజెక్టును అస్తవ్యస్తంగా చేసిందన్నారు. బేషజాలతో గోదావరి ప్రాజెక్టును ఎటువంటి చట్ట అనుమతులు లేకుండా చేసిందన్నారు. 67 టిఎంసిల లభ్యతకు ఇప్పుడు ఇందిరమ్మ ప్రభుత్వం అనుమతులు తీసుకొచ్చిందన్నారు. గత ప్రభుత్వం ఏడు లక్షల పద్దెనిమిది వేల కోట్లు అప్పులు చేసిందన్నారు. అప్పులు ఉన్నా ఇబ్బందులు ఎదురవుతున్నా చిత్తశుద్ధితో హామీలు అమలు చేస్తున్నామని అన్నారు. రైతాంగానికి రూపాయి నుండి లక్ష వరకు రుణమాఫీ అయిందన్నారు. ఈ నెల15న వైరాలో జరిగే రైతు సదస్సులో లక్షన్నర నుండి రెండు లక్షల వరకు మాఫీ జరుగుతుందన్నారు. 40 రోజుల్లో రెండు లక్షల రుణమాఫీ చేసి చూపెడతామన్నారు. పేదల భూములు ధరణి పేరుతో దొరలు దోచుకున్నారని అన్నారు. గత రెవిన్యూ చట్టాన్ని సవరించి ప్రజల మధ్యకు కొత్త రెవిన్యూ చట్టం మీ ముందుకు తెచ్చామన్నారు. 80వేల పుస్తకాలు చదివిన మేధావి మంచి చెబితే మేము స్వాగతిస్తామన్నారు. ఎల్ఆర్ఎస్ విషయంలో సామాన్యులకు ఇబ్బంది లేకుండా క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఎల్ఆర్ఎస్‌లో 25లక్షల అప్లికేషన్‌లు పెండింగ్‌లో ఉన్నాయని, రేషన్‌కార్డుతో పాటు ఆరోగ్యశ్రీ కార్డు అందిస్తామని తెలిపారు. ఆగస్ట్15న సిఎం రేవంత్‌రెడ్డి సీతారామ ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మూడు పంపింగ్‌లు ఆన్‌చేస్తారన్నారు. ఆ రోజు చారిత్రాత్మక రోజు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది లక్షల ఎకరాలు సాగు అవుతుండగా గతంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కి ఎటువంటి అనుమతులు లేవు అన్నారు. మా ప్రభుత్వం వచ్చినతర్వాత అనుమతులు తీసుకొని వచ్చామన్నారు. నెలాఖరులో గోదావరి కృష్ణా జలాలు 65 టిఎంసిలు కేటాయింపు, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్‌కి చివరి భూములు సాగర్ నీళ్లు రాని సమయంలో సీతారామ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలు తీసుకొని వచ్చి ఏన్కూరు ఎన్ఎస్‌పి అనుసంధానం చేసి లక్షా 70వేల సాగునీరు అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, బొర్రా రాజవేఖర్, మున్సిపాల్ చైర్మన్ జైపాల్, కట్ల రంగారావు, శీలం వెంకటనర్సిరెడినడ, ఏదునూరు సీతారాములు,ఫనితి సైదులు, దార్న రాజశేఖర్, పొదిలి హరినాథ్, పమ్మి అశోక్, నిప్పు, కట్ల సంతోష్, గంగారావు, కొండలరావు, బత్తుల శ్రీనివాస్‌రావు, పలు శాఖల అధికారులు, కాంగ్రేస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మండలం నుండి 15వేల మందిని తరలించాలి

### ప్రధాన సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్దాం
### సీఎం రేవంత్‌రెడ్డి సభను జయప్రదం చేయండి
### వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్

**కారేపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త :** సింగరేణి మండలం నుంచి 15వేల మందిని పరిశీలించాలని ఈ నెల 15న వైరాలో జరిగే సీఎం రేవంత్‌రెడ్డి సభను జయప్రదం చేయాలని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ శ్రేణులకు ఆదివారం పిలుపునిచ్చారు. కారేపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్ష/లు తలారి చంద్రప్రకాష్ అధ్యక్షతన మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథజగా పాల్గొన్న వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.... రైతులకు రూ. 2లక్షలు రుణమాఫీ చేసే క్రమంలో ఈ నెల 15న సీఎం రేవంత్‌రెడ్డి వైరాకు వస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు వైరా నియోజకవర్గ సమస్యలతో పాటు, కారేపల్లి మండల సమస్యలు కూడా విన్నవించుకోవచ్చని పేర్కొన్నారు. కారేపల్లి మండలం నుండి అధిక సంఖ్యలో ప్రజలను తరలించాలని కార్యకర్తలకు దిశా నిర్ధేశం చేశారు. ప్రతి గ్రామ పంచాయితీ నుండి 300ల మందికి పైగా ప్రజలు ముఖ్యమంత్రి సభకు వచ్చేలా చూడాలని కోరారు. గ్రామాల్లో ముఖ్య నాయకులు పాత, కొత్త అనే భేదం లేకుండా సమిష్టి కృషితో పని చేయాలని సూచించారు. ప్రదానంగా కారేపల్లి, మాదారం, చీమలపాడు, వయా, తొడిదలగూడెం డబుల్ రహదారుల ఏర్పాటుకు ప్రతిపాధనలు పంపామన్నారు. కార్యకర్తలు ఐక్యతతో నడుచుకొని ముందుకు సాగాలని కోరారు. రైతులకు రూ. 2లక్షలు రుణమాపీ చేసే కార్యక్రమంతో పాటు సీతారామ ప్రాజెక్టు ప్రారంబోత్సవం కార్యక్రమానికి ఈ నెల 15న సీఎం రేవంత్‌రెడ్డి వైరాకు వస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు వైరా నియోజకవర్గ మస్యలతో పాటు కారేపల్లి మండల సమస్యలు కూడా విన్నవించుకోవచ్చని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు నీటిని కారేపల్లి మండలానికి దప్పించాలని, కొత్తపోడు సమస్యలను పరిష్కరించాలని, అదే విధంగా పలు చోట్ల రోడ్లు మంజూరు చేయించి, గుంలు పడ్డ రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫైడ్ వైస్ చైర్మన్ బొర్ర రాజశేఖర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సౌజన్య, టీపీసీసీ రాష్ట్ర మహిళా ఉపాద్యక్షురాలు పగడాల మంజుల, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, బానోత్ దేవలానాయక్, బానోత్ రాంమూర్తి నాయక్, పెద్దబోయిన ఉమాశంకర్, అడ్డగోడ ఐలయ్య, మాజీ ఎంపీపీ మాళోత్ శకుంతలా కిషోర్, మల్లెల నాగేశ్వరరావు, గుగులోత్ శ్రీను నాయక్, అజ్మీర నరేష్ నాయక్, కొల్లి వీరయ్య, దారావత్ వినోద్, కిలారి అప్పారావు, వెంకటేశ్వర్లు, వాంకుడోత్ గోపాల్ నాయక్, గుగులోత్ భీముడు, హీరాలాల్, ఈసాల ఛాయాదేవి, నాగవేణి, భూక్యా చాందిని, మేదర వీరప్రతాప్, తోని, మేదర రాజా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








## ఫంక్షన్ హాలును పరిశీలించిన జీఎం



**కారేపల్లి, ఆగస్టు 11,, ప్రభాతవార్త :** వైరా నియోజకవర్గ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు కారేపల్లి మండలలో ఆదివారం సింగరేణి ఫంక్షన్ హాల్‌ని ఇల్లందు ఏరియా సింగరేణి సంస్థ జీఎం జాన్‌బాబు సందర్శించి పరిశీలించారు. కారేపల్లిలో సింగరేణి సంస్థ వారిచే కొత్తగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ పనులను చూశారు. ఈ నెల చివర్‌లో ఈ ఫంక్షన్ హాల్‌ని ప్రారంభించాలని ఆలోపు పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మేదరి టోనీ, మల్లెల నాగేశ్వరరావు, హనిఫ్, షఫీ, తొగరా శ్రీను, హరు తదితరులు పాల్గొన్నారు.

## 50 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలి



**కారేపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త:** వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే ఎం రాందాస్ నాయక్‌కు ప్రగతిశీల మహిళా సంఘం పీవోడబ్ల్యు సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి మండల కేంద్రంలో 50 పడకల ప్రభుత్వ ఆస్పటల్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.... ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ హాస్పటల్ సిబ్బంది డాక్టర్లు 24గంటలు స్థానిక మండల కేంద్రంలోని అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని అన్ని రకాల వ్యాధులకు మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. ప్రస్తుతం వర్షాల మూలంగా మండలంలోని అఇన్న గ్రామాలలో డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి వ్యాధులు సోకి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని తక్షణమే గ్రామీణ ప్రాంతాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్, వీధిలైట్లు లేకు ప్రజలు రాత్రి పూట తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని, తక్షణమే సమస్యలను గుర్తించి న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి వై ప్రకాష్, ప్రగతిశీల మహిళా సంఘం పీవోడబ్ల్యు జిల్లా కార్యదర్శి వై జానకి తదితరులు పాల్గొన్నారు.

## బాణాల రాము ఆస్తులపై ఏసీబీ అధికారులు పూర్తి విచారణ చేపట్టాలి

### - విలేఖరుల సమావేశంలో హైకోర్టు న్యాయవాది లక్ష్మారెడ్డి

**పాల్వంచ టౌన్, ఆగస్టు 11 - ప్రభాతవార్త** గత నెల 25వ తేదీన లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడిన పాల్వంచ టౌన్ ఎస్సై బాణాల రాము ఆస్తులపై ఏసీబీ పూర్తి విచారణ చేయాలని హైకోర్టు న్యాయవాది లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం పాల్వంచ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏసీబీకి చిక్కిన బాణాల రాముపై గతంలో పనిచేసిన ప్రదేశాల్లో పలు ఆరోపణలు ఎదుర్కొన్నాడని, మహిళలనే మానసికంగా వేదించాడని, వాటికి తగిన ఆధారాలు ఉన్నాయన్నారు. అతి పేదరికం నుంచి వచ్చిన రాముకు ఖమ్మంలో వనితా, వారి కుటుంబ సభ్యులకు అప్పుగా ఇచ్చానని చెప్తున్న రూ.38 లక్షలు ఎలా వచ్చాయో చెప్పాలన్నారు. ఆ మొత్తానికి ఇన్‌కం ట్యాక్స్ కట్టిన ఆధారాలను చూపాలన్నారు. అరెస్టు చేరసిన దగ్గర నుంచి రాము అనుచరులు సోషల్ మీడియాలో మా క్లైంట్ శ్రావణి, వారి కుటుంబంపై పలు ఆరోపణలు చేస్తూ బెదిరిస్తున్నారని, బెదిరింపు చర్యలు ఆపక పోతే ఎస్సైతో పాటు అతని అనుచరులు కూడా చట్టపరంగా, న్యాయబద్ధంగా శిక్ష అనుభవించాల్సి వస్తుందని హెచ్చరించారు. రాము ఏసీబీకి పట్టుబడిన అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన రాము బాధితులు అనేక మంది తనను కలిశారని, ఈ వివరాలు కూడా తదుపరి వెల్లడిస్తామని తెలిపారు.



# నీతి వంతమైన పాలన అందిస్తాం

## 24 గంటలు అందుబాటులో ఉంటాం

## నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందజేత

## మున్సిపల్ మహిళా కార్మికులకు చీరలు పంపిణీ

## ఘనంగా ఎమ్మెల్యే డా. రాఘమయి జన్మదిన వేడుకలు

*సత్తుపల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త:*

సత్తుపల్లి నియోజకవర్గంలో డా. మట్టా కుటుంబం అంటే ఐదు దశాబ్దాలకు పైగా ప్రజా సేవకు పెట్టింది పేరుగా నిలిచింది. డా. మట్టా కృష్ణమూర్తి, డా. మట్టా ఆరోగ్యమ్మ దంపతులు వైద్యరంగంలో మరియు రాజకీయ రంగంలో నిశ్వార్ధ సేవలు అందిస్తూ నియోజకవర్గ ప్రజల్లో చెరగని ముద్రవేసుకుంటూ పేరు గాంచిన వారి వారసత్వంలో పునికిపుచ్చుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్, ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయిలు కూడా వైద్య రంగమే కాకుండా రాజకీయ ఆరంగేట్రంచేసి అమూల్యమైన నియోజకవర్గ స్థాయి ఎమ్మెల్యే పదవిని ఈ ప్రాంత ప్రజలు వారి కుటుంబ సేవలను గుర్తించి ఈ పదవిని కట్టబెట్టారు.ఆశా స్వచ్ఛంధ సంస్థ పిలుపు మేరకు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ జన్మదిన వేడుకలు ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ లు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు తమపై ఉన్న నమ్మకంతో ఎమ్మెల్యేగా గెలిపించినందుకు మీ అందరికీ ఈ సందర్భంగా శిరసు వంచి నమస్కరిస్తున్నానని, నియోజకవర్గంలో నీతి, నిజాయితీగా ప్రజలకు సేవలు చేస్తునానని, 24 గంటలు మీకు అందుబాటులో ఉంటూ అర్ధరాత్రి వచ్చినా తలుపులు తెరిచే ఉంటాయి మీ కోసం అని వారు అన్నారు.

కార్యాలయాల్లో లంచగొండి తనం అనేదే లేకుండా ప్రజలకు నేరుగా వెళ్లి అధికారులతో పని చేయించుకునే విధంగా నియోజకవర్గంలో పాలన అందించి రాష్ట్రంలోనే అభివృద్ధిలో సత్తుపల్లి నియోజకవర్గం నెంబర్ వన్ స్థానంలో ఉండే విధంగా చేస్తామని వారు అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా నిశ్వార్ధంతో సేవలు చేస్తూ ఎలాంటి విమర్శలకు తావు లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని, కొందరు కావాలనే దుష్ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి ప్రచారాలను ప్రజలు తిప్పి కొట్టాలని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ మరియు డా. దయానంద్ విజయ్ కుమార్‌లు కోరారు. ప్రభుత్వం ఏ విధమైనటువంటి కొత్త పథకాలు ప్రవేశ పెట్టినా అవి ముందుగా సత్తుపల్లి నియోకవర్గం నుండే అమలు చేస్తామని, నమ్ముకొని తమను గెలిపించిన ప్రజానీకానికి వారు మెచ్చే విధంగా పాలన అందించి వారి రుణం తీర్చుకుంటామని ఈ సందర్భంగా వారు అన్నారు.

**కూతురిని స్మరించుకుంటూ కన్నీటి పర్యంతమైన ఎమ్మెల్యే దంపతులు:**

ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దనాయంద్ పుట్టినరోజు సందర్భంగా క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం జరిగిన కార్యక్రమంలో డా. మట్టా రాఘమయి దయానంద్‌ల కుమార్తె చిన్న వయస్సులోనే రక్త హీనత అనే వ్యాధితో మృతి చెందడంతో ఆ చిన్నారిని స్మరిస్తూ భావోద్వేగానికి గురైయ్యారు. ఆమె మాట్లాడుతూనే కొద్ది సేపు కన్నీటి పర్యంతమైయ్యారు. ఆమెతోపాటు డా. మట్టా దయానంద్ కూడా కూతురురి స్మరించుకుంటూ కన్నీటి పర్యంతమవడంతో సమావేశానికి హాజరైనటువంటి ప్రజలు వారి వేధన చూసి చలించిపోయారు. తమ కూతురికి వచ్చినటువంటి వ్యాధి మరెవరికీ రాకుడదదనే ఉద్దేశంతో ఆనాటి నుండి ఆశా స్వచ్ఛంధ సేవా సంస్థను ఏర్పాటు చేసి బ్లడ్ డొనేషన్లు, వైద్య సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఎమ్మెల్యే డా. రాగమయి దయానంద్ పుట్టిన రోజును ఆశాకు అంకితం చేస్తున్నట్లు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రకటించారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, బ్యాగ్‌లు, దుప్పట్లు, ప్లేట్లు, మరియు మున్సిపల్ మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి, కల్లూరు ఏఎంసీ చైర్మన్‌లు దోమ ఆనంద్, భాగం నీరజ, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శివ వేణు, కాంగ్రెస్ నాయకులు వల్లగుళ్ల నర్సింహారావు, దొడ్డా శ్రీనివాసరావు, పింగలి శామ్యూల్, మొరిశెట్టి సాంబశివరావు, కౌన్సిలర్ కంటె నాగలక్ష్మీ, ఎండి కమల్ పాషా, ఐదు మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






## ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటి ఎన్నిక

*కల్లూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త*

కల్లూరు మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటి అధ్యక్ష కార్యదర్శులుగా ఖమ్మంపాటి మల్లేశ్వరరావు, జానపాటి రోజ్ వేణు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం గ్రామ పంచాయితీ కార్యాలయ ప్రాంగణంలో సీనియర్ జర్నలిస్ట్ దాసరి డేవిడ్ రాజు అధ్యక్షతన జర్నలిస్టుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఖమ్మంపాటి మల్లేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇచ్చే సంక్షేమ ఫలాల కోసం కృషిచేస్తానని అన్నారు. ప్రభుత్వం ద్వారా జర్నలిస్టులకు ఇచ్చే సంక్షేమ ఫలాలు సాధించేందుకు డివిజన్, జిల్లా నాయకులతో మాట్లాడి అవి అందరికీ





అందేలా శక్తి వంఛన లేకుండా కృషిచేస్తానని తెలిపారు. జర్నలిస్టులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని, వారికి ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా అన్ని విధాలా జర్నలిస్టులను ఆదుకోవాలని కోరారు. అధికారులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, జర్నలిస్టులకు సహకరించాలని కోరారు.

నూతన కమిటీ ఎన్నిక...

అధ్యక్షులు ఖమ్మంపాటి మల్లేశ్వరరావు (సూర్య), ఉపాధ్యక్షులు పరిగడుపు బాబురావు (జ్యోతి), ప్రధాన కార్యదర్శి జానపాటి రోజ్ వేణు (ప్రజాజ్యోతి), కోశాధికారి కావేటి రాధాకృష్ణమూర్తి (మనమే సాక్ష్యం), సహాయ కార్యదర్శులుగా ఖమ్మంపాటి అప్పారావు (బిబి టివి), నల్లగట్ల గురవయ్య (నిజం), ప్రచార కార్యదర్శి ఇస్లావత్ రాంప్రసాద్ (ధ్వని న్యూస్), మెరుగు వీరభద్రరావు (బద్రి) (మెట్రో న్యూస్), తాళ్ళూరి సుమన్ (ప్రభాత సూర్యుడు), సింగిశాల కోటి రత్నం), గౌరవ అధ్యక్షులుగా ఆదూరి ప్రభాకర్‌రావు (మనం), గౌరవ సలహాదారులుగా దాసరి డేవిడ్ రాజు (వి5 న్యూస్)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలు వితరణ

*తల్లాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త*

సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగయిం



దయానంద్ జన్మదినం సందర్భంగా మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి బాలశౌరి ఎమ్మెల్యేకు 200 నోట్ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి, సిలివేరు సైదులు, రామాంజనేయులు, గుర్రాల రామకృష్ణారెడ్డి, శీలం అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై జ్వర సర్వే

*కల్లూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో కొద్ది రోజుల నుంచి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై జ్వర సర్వే కొనసాగుతోంది. కల్లూరు, చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రుల పరిధిలో ఉన్న ఉప కేంద్రాల పరిధిలలో గల ఆరోగ్య, ఆశ కార్యకర్తలు ఇంటింటికి వెళ్ళి పరిసరాల పరిశుభ్రత, పరిసరాలలో నీటి నిల్వలు ఉంచరాదని, దోమలు కుట్టకుండా, పుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని, సర్వేతో పాటు సూచిస్తున్నారు. మండలంలో ఉన్న 31 గ్రామ పంచాయితీలలో ప్రతి రోజు సర్వేను నిర్వహిస్తూ సలహాలు, సూచనలు చేస్తున్నారు. జలుబు, దగ్గులు, సాధారణ జ్వరాలు ఉన్నట్లైతే వెంటనే మందు గోళీలు ఇస్తున్నారు. వైద్యులు నవ్యకాంత్, తబస్సుమ్ ఆధ్వర్యంలో ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు వైద్యులు పేర్కొన్నారు.



## జాతీయ స్థాయి క్రికెట్ టి-10 పోటీలకు ఎంపికైన మండల విద్యార్థి

*పెనుబల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త*

జాతీయ స్థాయి క్రికెట్ టి-10 పోటీలకు సత్తుపల్లి మదర్‌థెరిస్సా కళాశాలలో విద్యనభ్యసిస్తున్న మండల పరిధిలోని పాత కుప్పెనకుంట్ల గ్రామ నివాసి వర్దైబోయిన యశ్వంత్‌కుమార్ ఎంపికయ్యాడు. గతంలో 3 రాష్ట్రాల క్రికెట్ పోటీల్లో పాల్గొని బహుమతులు పొందగా, ఇప్పుడు ఉత్తరాఖండ్‌లో అక్టోబర్ 18వ తేదీ నుంచి, 25వ తేది 2024 వరకు నిర్వహించబోయే జూనియర్ టి-10 క్రికెట్ ఛాంపియన్ 2024-2025కి ఎంపిక కావడం పట్ల మదర్‌థెరిస్సా కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.



## పలు సమస్యలను తాండ్ర దృష్టికి తీసుకెళ్ళిన బిజేపి నాయకులు

*తల్లాడ, ఆగస్టు 11, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడకు చెందిన బిజేపి నాయకులు ఆదివారం బిజేపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్‌రావుని హైద్రాబాద్‌లోని వారి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి మండలంలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై పార్టీ బలోపేతం, సర్పంచ్ స్థానాలు గెలుపుపై సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# స్మితసబర్వాల్ పై చర్యలు చేపట్టాలి

## -మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య డిమాండ్



నేలకొండపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:

దివ్యాంగుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారిణి స్మితసబర్వాల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. దివ్యాంగుల హక్కుల చట్టం పటిష్టంగా అమలు చేయాలని ఆయన చెప్పారు. ఐఏఎస్ అధికారిణి స్మితసబర్వాల్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవపోతే బిఆర్ఎస్ పార్టీ ఆంధోళన చేపడుతుందని ఆయన హెచ్చరించారు. దివ్యాంగుల ఆత్మ గౌరవంను కించపర్చే విధంగా అనుచిత వ్యాఖ్యానాలు చేసిన ఐఏఎస్ అధికారిణి స్మితసబర్వాల్ వెంటనే దివ్యాంగులకు క్షమాపణలు చెప్పాలని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి (టిడిజేఏసి) ఆధ్వర్యంలో దివ్యాంగులు నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు చేపట్టిన నిరసన ధీక్షలు ఆదివారం నాటికి అయిదవ రోజుకు చేరాయి. దివ్యాంగుల రిజర్వేషన్‌ల పై అనుచిత వ్యాఖ్యానాలు చేసిన స్మితసబర్వాల్ పై కఠిన చర్యలు చేపట్టాలని, దివ్యాంగుల హక్కుల చట్టంను అన్ని పోలీసు స్టేషన్‌లలో అమలు చేసే విధంగా జిల్లా పోలీసు ఉన్నతాధికారులు తగిన చర్యలు చేపట్టాలని దివ్యాంగులు నినాధాలు చేస్తూ డిమాండ్ చేసారు. ఈ నిరసనధీక్షా శిభిరంను నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు గొలుసు రవి, బిఆర్ఎస్ జిల్లా, మండల నాయకులు మరికంటి రేణుబాబు, రేపాకుల సూరయ్య, ఖమ్మం కాంతారావు, మాదాసు ఆదాం సందర్శించి తమ మద్దతును, సంఘీభావం తెలిపారు. అలాగే, మండల ట్రాలీ యూనియన్ నాయకులు మామిడి గోపి, మాళోత్ శివ, సీనా, ఖమ్మం రామకృష్ణ, మామిడి శివ, కొత్తపల్లి వెంకన్న, సైదులు నిరసనధీక్షా శిభిరంను సందర్శించి తమ సంఘీభావంను తెలిపారు. ఈ నిరసన ధీక్షా శిభిరంలో దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటి గౌరవాధ్యక్షుడు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు పివి చలమయ్య, ఉపాధ్యక్షుడు బాకీ రామకృష్ణ, సంఘం నాయకులు ఎర్రం రామారావు, కే.కృష్ణ, ఎస్‌కే.హుస్సేన్, బాలయ్య, రామకృష్ణ,ఏసు, నాగేశ్వరరావు, కొరివి వీరన్న, సత్యనారాయణ, పుల్లయ్య, రవికుమార్, పొట్టపింజర నాగయ్య, చందరరావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.




## అపరిచితులకు ఎటువంటి వివరాలు చెప్పవద్దు

### -ఎస్సై పి.సంతోష్ వెల్లడి

నేలకొండపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:



అపరిచితులు ఎవ్వరైనా ఫోన్ చేసి ఆధార్‌కార్డు నెంబర్, పాన్‌కార్డు నెంబర్, బ్యాంక్ అకౌంట్ డిటేయిల్స్, ఇతర ఓటిపి వివరాలు అడిగితే ప్రజలు ఎవ్వరు ఎటువంటి వివరాలు చెప్ప వద్దని నేలకొండపల్లి ఎస్సై పెంటరి సంతోష్ ఆదివారం విలేకరు లకు తెలిపారు. పొరపాటున ఏమైనా వివ రాలు చెప్పినట్లయితే జరిగే నష నివారించడానికి వెంటనే 1930కు ఫోన్ చేసి జరిగిన మోసం వివరాలు చెప్పాలన్నారు. మీరు ఫోన్ చేసి చెప్పడం వలన జరిగిన ఆర్ధిక నష్టంను నిందితుల నుంచి రికవరీ చేసే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. నష్టపోయిన బాధితులు ఎంత తొందరగా 1930కు ఫోన్ చేసే ్త అంత తొందరగా న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ఉచిత నెలనెలా వైద్య శిభిరం విజయవంతం

నేలకొండపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:



అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ (సిపిఎం కార్యాలయం) నందు ఉచితంగా నిర్వహించిన నెలనెలా వైద్య శిభిరం సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ వైద్య శిభిరంలో దాదాపు 123 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసారు. ఈ వైద్య శిభిరంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ కొల్లి అనుదీప్ (ఎండి,డిఎం జనరల్ మెడిసన్), చెవి,ముక్కు, గొంతు వ్యాధి నిపుణులు డాక్టర్ గుడిపూడి రాజేష్, ఎంబిబిఎస్, డిఎన్‌బి (ఇఎన్‌టి) రోగులకు వైద్య సేవలను అందించారు. ఈ శిభిరంలో రోగులకు బిపి, షుగర్ సమస్యలతో పాటు చెవి, ముక్కు, గొంతు వ్యాధులు, ఇతర సమస్యలకు సంభందించిన వైద్య సేవలను అందించారు. అలాగే, శరత్ మాక్సివిజన్ వారిచే 53 మందికి కంటి వైద్య పరీక్షలు చేసారు. షుగర్, బిపి రోగులకు వంద రూపాయలకే నెలకు సరిపడా మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎన్‌జిఆర్ సేవా కమిటి కన్వీనర్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ సిపిఎం పార్టీ ఉద్యమాలకే పరిమితం కాకుండా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ ఉచిత వైద్య శిభిరానికి విశేషంగా స్పందన లభించిందని ఆయన చెప్పారు. వైద్య శిభిరంను విజయవంతం చేసిన వైద్యులు, గ్రామీణ వైద్యుల సంఘం ప్రతినిధులతో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ వైద్య శిభిరంలో గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, ఎస్‌కే.తానీషా, వసుంధర ఒకేషనల్ కళాశాల ప్రిన్స్‌పాల్ ఈగ అనీల్‌కుమార్, విద్యార్థులు, కర్రి రఘుకుమార్ రోగులకు ఇతరత్రా వైద్య సేవలతో పాటు మందులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అమరజీవి నూతక్కి గంగాధరరావు సేవా కమిటీ కన్వీనర్ ఏటుకూరి రామారావు, సేవా కమిటి బాధ్యులు, సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, నాయకులు కట్టెకోల వెంకటేశ్వర్లు, వల్లంచెట్ల భాస్కరరావు, కొంగర నారాయణరావు, ఏరదేశి నర్సింహారావు, దండా సూర్యనారాయణ, ఎస్‌కే.అబ్దుల్లా, షేక్.జమాల్‌పాషా, ఎస్‌కే.రహీం, మంకెనపల్లి నర్సింహారావు, దండా సైదారావు, సామాల మల్లిఖార్జునరావు, బొడ్డు బాబూరావు, ధీరావత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బౌద్ధస్థూపంను సందర్శించనున్న డిప్యూటి సిఎం, మంత్రులు

నేలకొండపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:

ఈ నెల 12వ తేదీన ఉదయం 8గంటలకు నేలకొండపల్లి లోని దక్షిణ భారతదేశంలోనే అతిపెద్దదైన బౌద్ధస్థూపంను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర రెవెన్యూ,గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర పర్యాటక,ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించనున్నట్లు కాంగ్రేస్ నాయకులు తెలిపారు. బౌద్ధస్థూపంను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకుగల అవకాశాలు, సౌకర్యాలను వారు పరిశీలిస్తారు. అలాగే, బౌద్ధస్థూపం ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వారు పరిశీలించనున్నారు.

## గరిడేపల్లిలో ఘనంగా తీజ్ పండుగ

### వేడుకల్లో పాల్గొన్న బానోత్ సుజాత మంగీలాల్

కామేపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:



కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామంలో తీజ్ వేడుకలను గిరిజనులు ఆదివారం సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్దలతో కోలాహాలంగా నిర్వహించారు.ఇల్లందు నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ నేత బానోత్ సుజాత మంగీలాల్ తీజ్ వేడుకల్లో పాల్గొన్నారు.గ్రామస్తులు, యువజనులు ముఖ్యంగా పెళ్ళి కాని యువతులు, గ్రామపెద్దలు వేడుకలలో పాల్గొని పూజలు నిర్వహించి నృత్యాలు చేసి సందడి చేశారు.ఈ పండుగ బతుకమ్మను పోలి ఉంటుంది.తీజ్‌ను 8రోజుల పాటు పూజించి 9వ రోజు నిమజ్జనం చేస్తారు.ప్రతి ఏటా ఆషాడమాసంలో జరిగే తీజ్ సంబురాలు అంబరాన్ని అంటుతున్నాయి.యువతులు 9రోజుల పాటు భక్తి శ్రద్దలతో నవధాన్యాల మొలకలకు పూజలు చేశారు.ఈ వేడుకలలో గ్రామ పెద్దలు దారావత్ రామ్‌జీనాయక్, బోడ రాంజీ నాయక్, గుగులోతు గోపినాయక్, బోడ రాజేష్‌నాయక్, మహిళలు, ఆడబిడ్డలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.గత ఏడాది కంటే ఈ ఏడాది వేడుకలకు రెట్టింపు దశలో ఆనందోత్సవంతో జరుపుకున్నారు.

# హస్టల్ విద్యార్ధుల సమస్యలను పరిష్కరించాలి

## కేవిపిఎస్ రాష్ట్ర నాయకుడు సత్యనారాయణ డిమాండ్

నేలకొండపల్లి, ఆగస్టు 11 ప్రభాతవార్త:

ఎస్‌సి హస్టల్ విద్యారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కేవిపిఎస్ రాష్ట్ర నాయకుడు పాపెట్ల సత్యనారాయణ డిమాండ్ చేసారు. ఆదివారం నేలకొండపల్లి లోని ఎస్‌సి హస్టల్ విద్యారుల సమస్యల పై కేవిపిఎస్ మండల కమిటి ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పాపెట్ల సత్యనారాయణ మాట్లాడుతూ నేలకొండపల్లి లోని ఎస్‌సి హస్టల్‌లో విద్యార్ధులకు సరిపడ గదులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన చెప్పారు. హస్టల్ ఆవరణ చెత్తాచెదారంతో నిండి ఉన్నదని చెప్పారు. రాత్రి వేళ్ళల్లో పాములు, దోమలు వలన విద్యార్ధులు భయాంధోళనలకు గురి అవుతున్నారని ఆయన చెప్పారు. హస్టల్ అద్దె భవనంలో నిర్వహిస్తున్నారని చెప్పారు. డైనింగ్ హాల్ సదుపాయం లేదని చెప్పారు. హస్టల్‌లో లైబ్రరీ సౌకర్యం లేదన్నారు. హస్టల్ వర్కర్‌లకు ఆరు నెలలుగా జీతాలు చెల్లించడం లేదని చెప్పారు. ఈ సమస్యలను అన్నింటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే పెద్దఎత్తున ఆంధోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సర్వే కార్యక్రమంలో కేవిపిఎస్ జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, ఖమ్మం రూరల్ మండల నాయకులు అయిలపోగు రామనాధం, భాస్కరరావు, స్టాలిన్, శ్రీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# సాగునీటి రంగాన్ని విధ్వంసం చేశారు







## లక్ష 21వేల కోట్లు ఖర్చుపెట్టి ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు

## ధరణి పేరుతో దొరలు భూములు పంచుకున్నారు

## 2026 ఆగస్టు 15 వరకు సీతారామ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో వినియోగంలోకి వస్తుంది

## మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**

గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష 21వేల కోట్లు ఖర్చుపెట్టి ఒక ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదని రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం వైరాలో ఈనెల 15న సీఎం రేవంత్ రెడ్డి పాల్గొనే సభా ప్రాంగణాన్ని పరిశీలించి రెవిన్యూ గృహ నిర్మాణ, సమాచార పౌరం సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. నీటి కేటాయింపులు చేపట్టకుండా ప్రాజెక్టుల నిర్మాణం పేరుతో లక్షల కోట్లు దోచుకున్న కేసీఆర్ తెలంగాణకు తీవ్ర ద్రోహం చేశారని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి, క్యాబినేట్ అంత నిర్ణయించి తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం జరిగేలా ప్రణాళికలు తయారు చేసి సీతారామా ప్రాజెక్టు నీటిని రాజీవ్ కెనాల్ ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 11 మండలాల పరిధిలో మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద సుమారు 1.75లక్షల ఎకరాలు సాగులోకి వచ్చేలా ఏర్పాట్లు చేశామన్నారు. రెండేళ్లలో సీతారామ ప్రాజెక్టు పూర్తవుతుందని వేల కోట్లు ఖర్చు చేసి అయిన సరే సీతారామ ప్రాజెక్టును పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం కనీసం గోదావరి నీటి కేటాయింపులకు కూడా చేపట్టకుండా పనులు ప్రారంభించిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే 67టీఎంసీల నీటి కేటాయింపులు వచ్చేలా జీవో తీసుకొని వచ్చి కేంద్ర ప్రభుత్వంతో ఆమోదం చేయించినట్లు తెలిపారు. గత 8నెలలుగా గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ సీఎం రేవంత్‌రెడ్డి పాలనను గాడిలో పెడుతూ అన్ని రంగాలకు పెద్దపీట వేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం రూ.7.18లక్షల కోట్లు అప్పులు మిగిల్చి పోయిందని ప్రజలు చెల్లించిన పన్నులతో అవినీతికి పాల్పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు తీరుస్తూ అభివృద్ధిని గాడిలో పెడుతున్నామన్నారు. రూ.31వేల కోట్లు రుణమాఫీ చేస్తున్నామని 40రోజుల్లోనే ఒకేసారి రూ.2లక్షల లోపు రుణమాఫీ చేసి దేశంలోనే చారిత్రాత్మక పాలన దిశగా సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంతో పాలన కొనసాగుతుందన్నారు. పేదల భూములను దోచుకోని రెవిన్యూ చట్టాన్ని మార్చేశారని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంతో రెవిన్యూ చట్టాన్ని మార్పులు చేస్తున్నామని ప్రజలు, మేథావులు అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరి సలహాలను పరిగణలోకి తీసుకుంటున్నామని అవసరమైతే మేధావి అనే చెప్పుకునే 80వేల పుస్తకాలు చదివిన దొర ఇచ్చే సలహాలు మంచివైతే తీసుకుంటామన్నారు. ఎల్ఆర్ఎస్ సమస్య కూడా త్వరలోనే పరిష్కారం అవుతుందని 25లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రెండు నెలల పరిష్కారం చూపిస్తామన్నారు. కొత్త రేషన్‌కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు ప్రత్యేకంగా తయారు చేయిస్తామన్నారు. 4.5 ఇందిరమ్మ ఇళ్ల ఈ నెల చివరి వరకు బారబార్‌గా మంజూరు చేయడం జరుగుతుం దన్నారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ అప్పులు మిద్ధీ చెల్లిస్తూనే అభివృద్ధి సంక్షేమాన్ని తీసుకెళ్తున్నామన్నారు.

**ఆగస్టు 15 చారిత్రాత్మక రోజు :- మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి**

ఆగస్టు 15న సీఎం రేవంత్‌రెడ్డి వైరా పర్యటన సందర్భంగా రాష్ట్ర ప్రజలకు చారిత్రాత్మక రోజుగా మిగలనుందని రూ.2లక్షల రుణమాఫీ, 10లక్షల ఎకరాలకు గోదావరి జలాలు వచ్చే రోజుగా చరిత్రలో మిగులుతుందన్నారు. గత ప్రభుత్వం సీతారామ ప్రాజెక్టు నీటి కేటాయింపులు జరపకుండానే పనులు ప్రారంభించిందని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి 67టీఎంసీల నీటిని కేటాయించేలా ఏర్పాట్లు చేశామన్నారు. నాగార్జు నసాగర్ చివరి భూములకు సాగర్ నీళ్ల లేకపోతే గోదావరి జలాల ద్వారా నీళ్ల అందించే కార్యక్రమమే సీతారామ ప్రాజెక్టు అన్నారు. ఏన్కూరు లింక్ కెనాల్‌కు రాజీవ్ కెనాల్ అనే పేరుతో 1.20లక్షల ఎకరాలకు గోదావరి జలాలను స్థిరికరిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం రూ.1.81లక్షల కోట్లు ఖర్చు చేయడం కట్టిన ప్రాజెక్టులు కూలిపోవడం, ఒక ఎకరానికి కూడా నీళ్ల ఇవ్వకపోవడం గత ప్రభుత్వం జరిగిందన్నారు. సీతారామ ప్రాజెక్టు రాష్ట్రంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టుగా ప్రభుత్వం చూస్తుందన్నారు. ఎన్ని వేల కోట్లు ఖర్చు అయిన సీతారామ ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. 2026 ఆగస్టు 15 వరకు పూర్తిస్థాయిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10లక్షల ఎకరాలకు నీళ్ల ఇచ్చే కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు. జిల్లా రైతులు సీతారామ ప్రాజెక్టు పనులు పూర్తి కావాలంటే భూసేకరణకు అవసరమైన భూములను ఇవ్వాలని రైతులు సహకరించాలన్నారు. ప్రాజెక్టు ప్రధాన 14వ కిలోమీటర్ వరకు 1 నుండి 8వ ప్యాకెజ్‌లలో పనులు పూర్తి అయ్యాయన్నారు. 9.85కిలోమీటర్ల వద్ద మారేళ్లపాడు ఎత్తిపోతల పథకం ద్వారా పినపాక నియోజకవర్గంలో 15,795ఎకరాలకు సాగునీరు అందనుంద న్నారు. అందుకోసం 252 ఎకరాలు కలుపుకోని రూ.115.71 కోట్ల పనులతో అక్కడ పనులు చేపడుతున్నామన్నారు. ప్రధాన కాలువ 74వ కిలోమీటర్ వద్ద ప్యాకెజ్ 1 ద్వారా 33 ఎకరాలకు రూ.663.49 కోట్లతో భూసేకరణ చేపడుతున్నామన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, మార్కెఫెడ్ మాజీ చైర్మన్ బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువాళ్ల దుర్గా ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కట్ల రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# కళలను ప్రోత్సహించి ఆదుకోవాలి





## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం కల్చరల్, ఆగస్టు 11, ప్రభాతవార్త:**

ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటిక పోటీల మూడో రోజు సందర్భంగా ఆదివారం రాత్రి రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. అన్నాబత్తుల రవీంద్రనాథ్ ఫోటోకి దండ వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ కళలను ఇంత అద్భుతమైన స్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్లడం చాలా అభినందనీయమని అన్నారు. ఇక్కడ స్థానిక కళా పోషకులు ఇటువంటి కార్యక్రమాలను మరింత ప్రోత్సాహాన్ని అందించాలని భగవంతుడు వారికి ఆయురోగ్యాలను అందించాలని కోరారు. ఏడు సంవత్సరాలుగా ఇంతటి స్థాయి కార్యక్రమాన్ని భుజాన వేసుకుని నడిపిస్తున్న అన్నాబత్తుల రవీంద్రనాత్ కళా సాంస్కృతిక సంస్థ సుబ్రహ్మణ్యకుమార్, అదే విధంగా కళాపరిషత్ ప్రజానాట్యమండలి సంస్థలు అభినందనీయమని అభివర్ణించారు. కళలకు సంబంధించిన అవసరాలు సౌకర్యాలు ఏమైనా ఉన్నా వాటిన్నింటిని రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని పరిష్కారం చేస్తామని మాటిచ్చారు. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రెండు లక్షలు మంజూరు చేస్తుందని వివరించారు. భవిష్యత్తులో మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చే విధంగా నేను కృషి చేస్తానని రేపు మీ కళారంగానికి సంబంధించిన జూపల్లి ఖమ్మం వస్తున్నారని వారితో చర్చించి ఈ సమస్యలన్నింటిని పరిష్కారంలోకి తీసుకోస్తానని హామీ ఇచ్చారు. ఇటువంటి కార్యక్రమాలు మన ఖమ్మం గుమ్మంలో మరింత వెలుగొందాలని ఆకాంక్షించారు. రంగ స్థల సీనియర్ కళాకారులు నటులు వందల మంది కళాకారులకు అండగా నిలిచిన పూతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్‌కి సన్మానం నిర్వహించారు. పొంగులేటి శాలువా కప్పి దండ వేసి మెమోంటో అందించి స్తంబాద్రి అవార్డును ప్రదానం చేసి సన్మానించారు. కృష్ణ ప్రసాద్ గురించి వారి కళల కృషి గురించి వివరించారు. కృష్ణ ప్రసాద్ లాంటి కళాకారులు ఉన్నారు కాబట్టే కళలు జీవం పోసుకుంటున్నాయని అన్నారు. ముందుగా ప్రదర్శించిన ఇంద్ర ప్రస్తావనం ప్రేక్షకులను కనువిప్పు కలిగించింది అనంతరం ఈ సభకు మోటమర్రి జగన్మోహన్‌రావు అధ్యక్షత వహించగా కర్ణాటక కృష్ణ ఎండీ జబ్బర్, దేవేంద్ర, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాంతకంగా మారిన కాలుష్యం

## సగరాల కాలనీలో యథేచ్ఛగా రబ్బరువైర్లు ప్లాస్టిక్ కాల్చుతున్న వైనం

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలోని రమణగుట్టకు తూర్పు వైపున ఉన్న సగరాల కాలనీలో నిత్యం ప్లాస్టిక్ విద్యుత్ వైర్లు ఇతర టైర్లు మంట వేసి కాల్చడం వల్ల ప్రాణాంతకమైన కాలుష్యం వెలువడుతోంది. ఇక్కడి కొందరు వైర్లు తీసుకువచ్చి కాల్చడం ద్వారా వాటి నుంచి సిల్వర్‌ను రాగిణి బయటికి తీస్తారు. వాటిని కాల్చే సమయంలో దట్టమైన పొగ ఆ ప్రాంతంలోని అన్ని గృహాల్లోకి వ్యాపిస్తుంది. ఆ పొగ ద్వారా ఆయా ప్లాస్టిక్ నుంచి వెలువడే ప్రమాదకరమైన మాలిక్యుల్స్ ప్రజల ఆరోగ్యానికి అత్యంత హానికరంగా మారుతుంది. దీనివల్ల భయంకరమైన క్యాన్సర్ లాంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటిని కాల్చేందుకు ఈ జనావాసాల మధ్య కాకుండా ఊరి బయటకు తీసుకెళ్లి కాల్చాలని ఆయా వ్యక్తులకు ఈ డివిజన్ కార్పొరేటర్ భర్త కాంగ్రెస్ నాయకుడు ముస్తఫా పలుమార్లు వారిని హెచ్చరించటంతో పాటు వారి ఇండ్లకు మున్సిపల్ జవాన్లను పంపి మరి కట్టడి చేసే ప్రయత్నం చేస్తున్నప్పటికి వారు ఆ పద్ధతిని మానుకోవడం లేదు. దీని వల్ల ఆయా కుటుంబాలకు సంబంధించిన పిల్లలకు సైతం భయంకరమైన జబ్బులు వచ్చే అవకాశం ఉంది. ఈ విషయాన్ని వారు అస్సలు పట్టించుకోరు. అయితే నిత్యం ఆ పొగ వల్ల ఇబ్బంది పడుతున్న ఆ ప్రాంతంలోని వికలాంగులకాలనీ పరిసర ఆ ప్రాంతంలోని ప్రజలంతా ఈ పొగను కట్టడి చేయాలని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. తమ ఆరోగ్యం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.